ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in
సంపుటి: 01 | సంచిక: 305 | హైదరాబాద్ | సోమవారం | 21-04-2025 | పేజీలు: 08 | వెల 4/-

రిపోర్టర్లు కావలెను
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459

# ఒక్క ఏడాదిలోనే కాంగ్రెస్ పాలన ఫెయిల్..!

కాంగ్రెస్ పాలన ఫెయిల్
రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ కక్ష
రైతుల నష్టంపై కాంగ్రెస్ నిర్లక్ష్యం : బాల్క సుమన్



2

# ఓల్డ్ సిటీలో ఎక్కడైనా అంబేద్కర్ విగ్రహం పెట్టారా..?

వక్ఫ్ భూములపై బండి సంజయ్ ఆగ్రహం
కాంగ్రెస్ ఎంఐఎం అంబేద్కర్ ను అవమానించారు
రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసిన బండి



2

# విప్లవాల జిల్లాలో కామ్రేడ్స్ మౌనం

ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్సీ కవిత పర్యటన
స్థానిక నేతలతో సన్నిహిత భేటీ
రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది : కవిత



**హైదరాబాద్ ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రెండు రోజుల పర్యటనను ప్రారంభించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం చేరుకున్న కవితకు బీఆర్ఎస్ నాయకుల నుంచి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నివాసాన్ని కవిత సందర్శించగా, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం.. ఇటీవల స్వల్ప అనారోగ్యంతో

మిగతా 2వ పేజీలో

# ఆనవాళ్లు చెరిపేస్తామనడం అనాగరిక చర్య

కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన రాజేంద్రనగర్ నేతలు
రాజేంద్రనగర్ ఉప ఎన్నికల్లో కార్తీక్ రెడ్డి గెలిస్తారు
మతం పేరు ఎత్తకుండా ఓటు అడిగే దమ్ము బీజేపీకి ఉందా?
మీటింగ్‌కు నలభై వేల బస్సులు

2



# నేను ఎలాంటి కబ్జాలకు పాల్పడలేదు!



2

కనీసం నోటీస్ కూడా ఇవ్వకుండా కూల్చివేతలు చేశారు
హైడ్రా కమిషనర్ చర్యలపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయబోతున్నాం

# కేసీఆర్ బూతుల రోగం ఓవైసీకి అంటుకుందా..?


MIM, కాంగ్రెస్, BRSకి అంబేద్కర్ పేరిట మాయ రాజకీయాలే
BBP అంటే భాయ్ భాయ్ కే పార్టీ అని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎద్దేవా
ఎంపీ అసదుద్దీన్ ఓవైసీపై కేసీఆర్ బూతుల రోగం అంటుకుందా అంటూ ఘాటు వ్యాఖ్య



2

# పేద రైతుల కోసమే భూభారతి చట్టం

ధరణి చట్టంలో పాలపై తీవ్ర విమర్శలు
గ్రామ స్థాయిలో భూమి సమస్యలకు సత్వర పరిష్కారమే లక్ష్యం : మంత్రి పొంగులేటి



2

# నేను ఎలాంటి కబ్జాలకు పాల్పడలేదు

- కనీసం నోటీస్ కూడా ఇవ్వకుండా కూల్చివేతలు చేశారు
- హైడ్రా కమిషనర్ చర్యలపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయబోతున్నాం

**హైదరాబాద్ ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**

తాను ఎలాంటి కబ్జాలకు పాల్పడలేదని, నిన్న హైడ్రా కూల్చివేసిన సర్వే నంబర్‌పై ఎలాంటి కేసు లేదని టీడీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే 79/1, 79/2 సర్వే నంబర్ రెగ్యులరైజ్ అయ్యిందని.. గతంలో అన్ని సీలింగ్ ల్యాండ్స్ తో పాటు తమది కుడా ప్రొహిబిటెడ్ లిస్టులో పెట్టారన్నారు. అన్ని డాక్యుమెంట్స్ నెల రోజుల క్రితమే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కి స్వయంగా అందించానని, ఎలాంటి సమాచారం లేకుండా కూల్చివేశారని మండిపడ్డారు. హైడ్రా కమిషనర్ చర్యలపై రేపు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయబోతున్నామని, కోర్టులపై తమాకు పూర్తి నమ్మకం ఉందని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ చెప్పారు.

'నేను ఎలాంటి కబ్జాలకు పాల్పడలేదు. నిన్న హైడ్రా కూల్చివేసిన సర్వే నంబర్‌పై ఎలాంటి కేసు లేదు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే 79/1, 79/2 సర్వే అర్బన్ సీలింగ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ లో రెగ్యులరైజ్ అయ్యింది. గతంలో అన్ని సీలింగ్ ల్యాండ్స్ తో పాటు మాది కుడా ప్రొహిబియేటెడ్ లిస్ట్ లో పెట్టారు. అప్పటి జిల్లా కలెక్టర్‌ని కలిసి రెగ్యులరైజ్ చేసిన డాక్యుమెంట్ చూపించడంతో.. ప్రొహిబియేటెడ్ లిస్ట్ నుండి తొలగించారు. దీనికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్ నెల రోజుల క్రితమే హైడ్రా కమిషనర్ రంగనాథ్ గారికి స్వయంగా అందించాను. ఏమైనా డిఫరెంట్ ఉంటే మళ్లీ పిలుస్తామని కమిషనర్ చెప్పారు. కానీ ఎలాంటి సమాచారం లేకుండా, కనీసం నోటీస్ కూడా ఇవ్వకుండా కూల్చివేతలు చేశారు. నిన్న కూల్చివేతలు చేసిన స్థలంలో సుప్రీం కోర్టులో ఉన్న 7 కేసుల వివరాలు పెట్టారు. ఆ 7 కేసుల్లో మా సర్వే నంబర్‌కి ఎక్కడా సంబంధం లేదు. హైడ్రా కమిషనర్ చర్యలపై రేపు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయబోతున్నాం. కోర్టులపై మాకు పూర్తి నమ్మకం ఉంది' అని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.

హైదరాబాద్ హఫీజ్ పేటలో ఉన్న 17 ఎకరాల్లోని అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. అందులో మైలవరం టీడీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కు చెందిన ఆఫీసు, షెడ్లు కూడా ఉన్నాయి. రెండు వేల కోట్లకు పైగా విలువ చేసే ఈ భూమిలో షెడ్లను నిర్మించి.. సినిమా షూటింగ్‌లకు సంబంధించిన పరికరాలను ఉంచారు. ఈ షెడ్లను హైడ్రా అధికారులు శనివారం కూల్చివేశారు. హైడ్రా చర్యలపై ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఫైర్ అయ్యారు

# ఓల్డ్ సిటీలో ఎక్కడైనా అంబేద్కర్ విగ్రహం పెట్టారా..?



- వక్ఫ్ భూములపై బండి సంజయ్ ఆగ్రహం
- కాంగ్రెస్ -ఎంఐఎం అంబేద్కర్ ను అవమానించారు
- రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసిన బండి

**హైదరాబాద్ ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**

పెద్దపల్లిలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎం పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన స్థలంలో దారుసలామ్ మీటింగ్ పెట్టడం అన్యాయమే కాదు, పేద ముస్లింలకు గుణపాఠం చెబుతోందని మండిపడ్డారు. ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు కలిసి పేద ముస్లింల పొట్ట కొట్టే విధంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.

వక్ఫ్ బిల్లును పేద ముస్లింల కోసం తీసుకువచ్చినట్లు చెప్పిన సంజయ్, "బడాబాబులు, బడా చోర్లు కలిసి హైదరాబాద్లో పెద్ద మీటింగ్ పెట్టారు. ఎవరి కోసం? పేదల కోసం కాదు!" అని తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. అలాగే, బాబా సాహెబ్ అంబేద్కర్ పై అవమానం చేసిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. "ఎంఐఎం ఏదైనా ఒక్కసారైనా అంబేద్కర్ జయంతి, వర్ధంతి చేసింది? ఓల్డ్ సిటీలో ఎక్కడైనా అంబేద్కర్ విగ్రహం పెట్టారా?" అంటూ ప్రశ్నించారు. వక్ఫ్ భూములపై వివరణ ఇస్తూ, "హర్యానాలో సిక్కుల దేవాలయం, రైల్వే స్టేషన్, పార్లమెంటు భవనాలపై వక్ఫ్ హక్కులు అంటున్నారు. అయోధ్యలో రాముడి పుట్టిన స్థలానికి ఆధారం అడుగుతున్నారు. మీ జాతికి ఒక న్యాయం, మా జాతికి ఇంకో న్యాయమా?" అని కేంద్ర మంత్రి నిలదీశారు.

సుప్రీంకోర్టుపై తమకున్న నమ్మకాన్ని వ్యక్తం చేసిన బండి సంజయ్, "మేము ఎప్పటికీ సుప్రీంకోర్టుకు వ్యతిరేకంగా వెళ్లం," అని అన్నారు. తెలంగాణ సీఎం విదేశీ పర్యటనలపై సెటైర్లు వేసిన సంజయ్, "జపాన్, దావోస్ వెళ్లి లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని చెబుతున్నారు. వాటిలో ఒక్కటి అన్న చూపించండి," అని సవాల్ విసిరారు. ఇకపోతే, ఇటీవల వడగళ్ల వానలతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని పేర్కొన్న ఆయన, "ఎంత మంది రైతులకు పరిహారం ఇచ్చారు? గతంలో ఎంత ఇచ్చారు? ఇప్పుడేం చేస్తున్నారు?" అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులను ఆదుకోవాలంటూ డిమాండ్ చేశారు.

# ఒక్క ఏడాదిలోనే కాంగ్రెస్ పాలన ఫెయిల్..!

- కాంగ్రెస్ పాలన ఫెయిల్
- రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ కక్ష
- రైతుల నష్టంపై కాంగ్రెస్ నిర్లక్ష్యం : బాల్క సుమన్

**హైదరాబాద్ ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒకే ఒక్క సంవత్సరం గడవకముందే తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. రాష్ట్రంలోని శాసనసభ సభ్యులు, విపక్ష నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు ఒక్కొకరుగా కాంగ్రెస్ పాలన తీరును ఆగ్రహంతో ఎండగడుతున్నారు. ఇదే నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కీలక వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టకుండా రాజకీయ కక్ష సాధింపులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి కావాలనే అప్రయోజనాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు.

బాల్క సుమన్ అభిప్రాయంతో చెప్పిన విషయాల ప్రకారం, గతేడాది రాష్ట్రవ్యాప్తంగా చక్కగా వర్షాలు కురిశాయి. ఎంతో ప్రణాళికతో నిర్మించిన ఎత్తిపోతల పథకాలు, నీటిపారుదల ప్రాజెక్టులు అందుబాటులో ఉన్నా, వాటిని సక్రమంగా వినియోగించకపోవడం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంటలు ఎండిపోయాయి, భూములు నిరుపయోగంగా మారాయి. దీనికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమేనని ఆయన స్పష్టం చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం వ్యక్తిగత కక్షతో వ్యవహరిస్తున్నారని, ఇది ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా మారుతుందని విమర్శించారు. పునాదులు ఎత్తేసే ప్రయత్నం చేయడం కంటే ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రాజెక్టులను రక్షించాల్సిన అవసరం ఉందని సూచించారు.

అలాగే కేసీఆర్‌ను ప్రజల గుండెల నుంచి తీసివేయడం ఎవరూ చేయలేరని బాల్క సుమన్ అభిప్రాయపడ్డారు. కేసీఆర్ ప్రజలకు చేసిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు మరిచిపోలేనివని, ఆయనను ప్రజలు ఇప్పటికీ నమ్ముతున్నారని తెలిపారు. ప్రాజెక్టులను ఎండబెట్టవచ్చు గానీ, ప్రజల మనసుల్లో ఉన్న కేసీఆర్‌ను తొలగించడం సాధ్యం కాదని అన్నారు. ఇప్పుడు ప్రజల్లో కాంగ్రెస్ పాలనపై తీవ్ర అసంతృప్తి నెలకొంది. ప్రజలు తిరుగుబాటు చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని, మరోసారి బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందన్నది అనివార్యమని బాల్క సుమన్ ధీమా వ్యక్తం చేశారు.

# ఆనవాళ్లు చెరిపేస్తామనడం అనాగరిక చర్య

- కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన రాజేంద్రనగర్ నేతలు
- రాజేంద్రనగర్ ఉప ఎన్నికల్లో కార్తిక్ రెడ్డి గెలిస్తారు
- మతం పేరు ఎత్తకుండా ఓటు అడిగే దమ్ము బీజేపీకి ఉందా?
- మీటింగ్‌కు నలభై వేల బస్సులు

**హైదరాబాద్ ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**

త్వరలో జరిగే రాజేంద్రనగర్ ఉప ఎన్నికల్లో కార్తిక్ రెడ్డి గెలిస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత నష్టపోయింది కేసీఆర్, బీఆర్ఎస్ కాదని.. ప్రజలే అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మాయమాటలకు ముసలోళ్లు, మహిళలు, నిరుద్యోగులు మోసపోయారన్నారు. మతం పేరు ఎత్తకుండా ఓటు అడిగే దమ్ము బీజేపీకి ఉందా? అని, బీజేపీ ఆటలు కూడా ఎన్నో రోజులు సాగవని కేటీఆర్ చెప్పారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో రాజేంద్రనగర్ నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే.

తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'తొందర్లోనే రాజేంద్రనగర్ ఉప ఎన్నికల్లో కార్తిక్ రెడ్డి గెలిస్తారు. గత ఎన్నికల తర్వాత నష్టపోయింది కేసీఆర్, బీఆర్ఎస్ కాదు.. ప్రజలే. ఔటర్ లోపల చాలా సీట్లు గెలిచాం. రేవంత్ రెడ్డి మాయమాటలకు ముసలోళ్లు, మహిళలు , నిరుద్యోగులు మోసపోయారు. వీళ్ళు చెబితే నమ్మరని.. సోనియా గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో 420 హామీలు ఇప్పించారు. ఒక్కసారి అవకాశం ఇద్దామని మన వారు ఓట్లు వేశారు. అభివృద్ధి చేసిన వైఎస్సార్, చంద్రబాబు గురించి ఇంకా మనం చెప్పుకుంటాం. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంచి పనులు చేయరు. ఫ్రీ బస్ తప్ప ఏమీ చేయలేదు, దాని గురించి మాట్లాడితే మళ్లీ కేసులు పెడతారు' అని కేటీఆర్ అన్నారు.

'మతం పేరు ఎత్తకుండా ఓటు అడిగే దమ్ము బీజేపీకి ఉందా?. బీజేపీ ఆటలు కూడా ఎన్నో రోజులు సాగవు. చేవెళ్ల, రాజేంద్రనగర్లలో ఈ ఏడాది తప్పకుండా ఉప ఎన్నికలు వస్తాయి. ఉప ఎన్నికలు రావు అన్నందుకు సీఎం రేవంత్ రెడ్డిని సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసింది. ఇప్పటి నుంచే ప్రచారానికి సిద్ధం అవ్వండి. ఈ నెల 27 జరగబోయే వరంగల్ సభను విజయవంతం చేయండి. నాయకులు కూడా బస్సులలో కార్యకర్తలతో కలిసి మీటింగ్‌కు రావాలి. సబితా ఇంద్రారెడ్డి కూడా బస్సులోనే మీటింగ్ వస్తారు. నలభై వేల బస్సులు మీటింగ్‌కు వస్తున్నాయి' అని కేటీఆర్ చెప్పారు.

మేం పదేండ్ల ఉన్నాం.. ఆనవాళ్లు చెరిపేస్తాం అనలేదు. అది అనాగరిక చర్య. కాకతీయుల ఆనవాళ్లను కుతుబ్‌షాహీలు, అసఫ్‌జాహీలు కూడా చెరిపేయలేదు. కానీ ఈ ప్రభుత్వం కిరాతక పనులు చేస్తుంది. మంచి పనులు చేయరు. చేసిన మంచి పనులను ఆపుతారు. అభివృద్ధికి అందరం సహకరిస్తాం. కానీ 16 నెలల్లో విధ్వంసం జరిగింది. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అన్నారు.. 500 రోజుల తర్వాత కూడా ఏ ఒక్క హామీ అమలు కాలేదు. ఒక్కటే ఒక్కటి ఫ్రీ బస్సు అమలు చేశారు. ఇప్పటి వరకు చూడని చిత్రవిచిత్రాలు బస్సుల్లో చూస్తున్నాం అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.




# పేద రైతుల కోసమే భూభారతి చట్టం

- ధరణి చట్టం లోపాలపై తీవ్ర విమర్శలు
- గ్రామ స్థాయిలో భూమి సమస్యలకు సత్వర పరిష్కారమే లక్ష్యం : మంత్రి పొంగులేటి

**హైదరాబాద్ ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**



జోగుళాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలో శనివారం జరిగిన "భూభారతి 2025" చట్టంపై అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తీసుకొచ్చిన భూభారతి చట్టం పేద రైతులకు మహా ప్రసాదంగా నిలుస్తుందని చెప్పారు. పొంగులేటి ధరణి చట్టంపై తీవ్ర విమర్శలు చేస్తూ, అది కొద్ది మంది వ్యక్తులు, నాలుగు గోడల మధ్య కూర్చొని తయారు చేసిన చట్టమని విమర్శించారు. ఇది పేద ప్రజలను, చిన్న రైతులను అణచివేయడానికి ఉపయోగపడిందని ఆరోపించారు. అందుకే సీఎం రేవంత్ ధరణి చట్టాన్ని రద్దు చేసి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని చెప్పారు.

గతంలో ధరణి చట్టం వల్ల చిన్న పొరపాట్లకే రైతులు తమ భూముల సమస్యలు పరిష్కరించుకోవడానికి భారీగా ఖర్చులు పెట్టి, ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ల కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని పేర్కొన్నారు. ఇప్పుడు భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ అధికారులు గ్రామానికే వచ్చి రైతుల సమస్యలను గ్రామంలోనే పరిష్కరిస్తారని తెలిపారు. సాదాబైనామాలతో భూములు కొనుగోలు చేసి పాస్‌బుక్ లేకుండా వ్యవసాయం చేస్తున్న వారికి ఈ చట్టం లబ్ధిని చేకూరుస్తుందని చెప్పారు. అలాగే, 2020లో ధరణిలో నమోదైన, ఇంకా పరిష్కారం లభించని 9,26,000 దరఖాస్తుల విషయాన్ని ప్రస్తావిస్తూ, అర్హులైనవారికి తగిన పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు.

భవిష్యత్తులో భూమికి ఆధార్ లాంటి "భూధార్" కార్డు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. భూభారతి చట్టాన్ని పైలట్ ప్రాజెక్టుగా నాలుగు జిల్లాల్లో అమలు చేసి, మే మొదటి వారం నుంచి గ్రామాలకు రెవెన్యూ అధికారులు వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తారని చెప్పారు. జూన్ 2 నాటికి సమస్యలు పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. అలాగే, దేశంలో ఎక్కడా లేని విధంగా తక్కువ ధరకు సన్నబియ్యం పంపిణీ, రూ.500కే గ్యాస్ వంటి పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో రూ.200 కోట్ల వ్యయంతో జిల్లాలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని కూడా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, కలెక్టర్ బీఎం సంతోష్, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# విప్లవాల జిల్లాలో కామ్రేడ్స్ మౌనం

మొదటిపేజీ తరువాయి



విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్జెసీ కృష్ణను పరామర్శించారు కవిత.

ఖమ్మంలో గాయత్రి రవి నివాసంలో కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో మూడుమంది మంత్రులు ఉన్నా ఖమ్మం జిల్లాకు ఎలాంటి ప్రయోజనం కలుగడం లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సమస్యలపై స్పందించకపోవడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. "అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు కనీస నష్టపరిహారం ఇవ్వని ప్రభుత్వం, సిస్టర్ పొంగులేటి సీతక్కదె నిన్న ములుగు పర్యటనలో ఉన్నా, వైద్యం అందక చనిపోయిన శిశువు విషయంలో స్పందించలేదు" అని ఆరోపించారు.

ఖమ్మం జిల్లా విప్లవాలకు నిలయమైనా, ప్రస్తుతం కమ్యూనిస్టులు మౌనం వహిస్తున్నారని విమర్శించారు. ఇప్పటిదాకా అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించే కమ్యూనిస్టులు, ఇప్పుడు ప్రభుత్వ భాగస్వాములుగా ఉండటంతో ప్రశ్నించడంలేదు అని కవిత వ్యాఖ్యానించారు.

"జపాన్ మనకంటే పెద్ద దేశమే కావచ్చు కానీ... అక్కడ ఇంటర్నెట్ లేదనుకునేంత స్థితిలో సీఎం ఉన్నారని అర్థమవుతోంది. రైతులు నష్టపోయినా, రాష్ట్రంలో అవ్యవస్థలు ఏర్పడినా ఆయన స్పందించడంలేదు" అని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో భక్త రామదాసు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు నీటిని అందించామని గుర్తు చేశారు. "ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలలు గడిచినా ఒక్క ప్రాజెక్టును ప్రారంభించలేకపోయింది" అని విమర్శించారు. అంతేకాకుండా, రైతులకు రుణమాఫీ, కూలీలకు ఆత్మీయ భరోసా వంటి వాగ్దానాలు కూడా నిలబడలేదని పేర్కొన్నారు. వచ్చే 27వ తేదీన వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ 25వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# కేసీఆర్ బూతుల రోగం ఓవైసీకి అంటుకుందా..?

- MIM, కాంగ్రెస్, BRSకి అంబేద్కర్ పేరిట మాయ రాజకీయాలే
- BBP అంటే భాయ్ భాయ్ కే పార్టీ అని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎద్దేవా
- ఎంపీ అసదుద్దీన్ ఓవైసీపై కేసీఆర్ బూతుల రోగం అంటుకుందా అంటూ ఘాటు వ్యాఖ్య

**హైదరాబాద్ ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**



హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల వేళ రాజకీయ విమర్శలు ముదురుతున్నాయి. బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి AIMIM, కాంగ్రెస్, BRS పార్టీలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. BBP అనే కొత్త పదాన్ని విపక్షాలకు ఆయన బిరుదుగా ఉపయోగించారు. BBP అంటే భాయ్ భాయ్ కే పార్టీ, బాప్ బేటే కే పార్టీ, బాప్ భేటి కి పార్టీ అని వ్యాఖ్యానించారు. ఇవన్నీ AIMIM, కాంగ్రెస్, BRSలకే సూచిస్తాయని ఎద్దేవా చేశారు.

ఎన్నికల్లో పాల్గొనని పార్టీలకు అంబేద్కర్‌ను వాడుకునే హక్కేంటని ప్రశ్నించారు. BRS, కాంగ్రెస్ పార్టీలు AIMIMకు లొంగిపోయాయా అని చురకలు వేశారు. ఇటీవల అసదుద్దీన్ ఓవైసీ చేసిన ప్రధాని మోదీపై వ్యాఖ్యలను దృష్టిలో పెట్టుకొని, ఆయన్ను కూడా కేసీఆర్ బూతుల రోగం పట్టిందా అంటూ తీవ్రంగా విమర్శించారు. పాకిస్థాన్‌లో హిందూ దళితుల కోసం CAA వేదన గురించి అంబేద్కర్ ముందే ఊహించారని, ఆయన ఆచరించిన సిద్ధాంతాలను ఈ మూడు పార్టీలకు చెప్పే అర్హత లేదన్నారు.

వక్ఫ్ బిల్లు మతానికి సంబంధించి కాదని, ఇది దేశ ప్రయోజనాల కోసం అవసరమైందని స్పష్టం చేశారు. ప్రజలను తప్పుదారి పట్టించేలా AIMIM, కాంగ్రెస్ పార్టీల వ్యవహారం ఉందని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆత్మ పరిశీలన చేసుకొని ఓటు వేయాలని, పార్టీలు పక్కన పెట్టి దేశభక్తితో ఓటు వేయాలని పిలుపునిచ్చారు. అధికారంలో లేకపోతే కేటీఆర్ ఏమన్నా మాట్లాడతారో అర్థం కావడం లేదని అన్నారు. కేటీఆర్ మాట్లాడేది ఆయనకే అర్థమైతే చాలు అన్నారు.

# మాజీ డీజీపీ దారుణ హత్య

- భార్యపైనే అనుమానం
- ఆర్థిక సమస్యలే కారణంగా భావిస్తున్న పోలీసులు
- పలు కోణాల్లో జరుగుతున్న దర్యాప్తు



**ప్రజాక్షేత్రం నేషనల్ బ్యూరో:** కర్ణాటక మాజీ డీజీపీ ఓం ప్రకాష్ హత్యకు గురయ్యారు. బెంగళూరులోని తన నివాసంలో ఆయన హత్య జరిగింది. ఆయన శరీరంపై పలు చోట్ల కత్తి పోట్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. తొలుత ప్రమాదంగా భావించగా ప్రాథమిక దర్యాప్తులో హత్యగా గుర్తించారు పోలీసులు. ఈ కేసులో ఓం ప్రకాష్ భార్య పల్లవిని ప్రధాన నిందితిరాలిగా భావిస్తున్నారు పోలీసులు. ఆయనను భార్యే హతమార్చి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే కొంత కాలంగా ఓం ప్రకాష్ ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల కారణంగా వారి ఇంట్లో తీవ్ర ఉద్రిక్తలు జరుగుతున్నాయని, ఈ విభేదాలు, గొడవల కారణంగానే పల్లవి ఆయనను హతమార్చి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఆయన హత్యకు ఆర్థిక సమస్యలే కారణమనా? మరేమైనా అంశాలు ఇందుకు దారితీశాయా? అన్న కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కర్ణాటక కేడర్‌కు చెందిన 1981 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ఓఎం ప్రకాష్.. బళ్లారిలోని హరపనహళ్లీలో ఏఎస్పీగా కెరీర్ ప్రారంభించారు. శివమొగ్గ, ఉత్తర కన్నడ, చిక్క మగళూర్ జిల్లాల్లో ఎస్పీగా పనిచేశారు. ఆయన తన సర్వీసులో కర్ణాటక విజిలెన్స్ సెల్ ఎస్పీ, లోకాయుక్తలో పదవులు, అగ్నిమాపక సేవల డీఐజీ, సీఐడీ ఐజీపీ వంటి కీలక పదవులను నిర్వహించారు. 1993 భత్కర్ మత అల్లర్లలో ఆయన కీలక పాత్ర పోషించారు. 2015లో డీజీపీ అండ్ ఐజీపీగా బాధ్యతలు స్వీకరించారు. 2017లో పదవీ విరమణ చేశారు.

# నన్ను మానసికంగా చిత్రహింసలకు గురిచేశారు

**భార్య వేధింపులు తట్టుకోలేక టెకీ ఆత్మహత్య**



**ప్రజాక్షేత్రం నేషనల్ బ్యూరో:** రోజురోజుకు భార్య బాధితుల సంఖ్య పెరిగిపోతుంది. అయితే భార్య వేధింపులు తాళలేక మరో టెకీ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బెంగళూరుకు చెందిన అతుల్ సుభాష్ ఆత్మహత్య ఘటన మరవకముందే ఉత్తరప్రదేశ్‌లో టెకీ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన భార్య, ఆమె కుటుంబం తనను మానసికంగా చిత్రహింసలకు గురిచేస్తోందని ఆరోపిస్తూ ఆత్మహత్య చేసుకున్నాడు. తన మరణం తర్వాత కూడా న్యాయం జరగకపోతే తన బూడిదను డ్రైనేజీలో కలుపాలని చెబుతూ ఒక సెల్ఫీ వీడియో తీసి దగ్గరి బంధువుకు షేర్ చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. మోహిత్ యాదవ్ అనే వ్యక్తి ప్రియ అనే యువతిని ఏడేళ్లుగా ప్రేమించాడు. పెద్దలను ఒప్పించి రెండేళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. ఒక సిమెంట్ కంపెనీలో ఫీల్డ్ ఇంజినీర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలోనే దంపతుల మధ్య గొడవలు తలెత్తాయి. భార్య తరఫు కుటుంబం తనను వేధింపులకు గురిచేస్తోందని, బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపిస్తూ మోహిత్ ఒక వీడియో రికార్డు చేశాడు. ఆ తర్వాత ఆ వీడియోను దగ్గరి బంధువుకు షేర్ చేసి ఒక హోటల్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మోహిత్ ఆత్మహత్య సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. 'రెండు నెలల క్రితం నా భార్య ఒక ప్రైవేటు పాఠశాలలో టీచర్‌గా ఉద్యోగంలో చేరింది. ఆ సమయంలో గర్భవతిగా ఉన్న ఆమెకు మా అత్తయ్య అబార్షన్ చేయించింది. ఆమెపై ఉన్న బంగారు ఆభరణాలను బలవంతంగా దగ్గర పెట్టుకుంది. మా పెళ్లి సమయంలో వారి నుంచి నేను ఒక రూపాయి కట్నం కూడా తీసుకోలేదు. కానీ నాపై తప్పుడు కేసులు పెట్టారు. నాకు నా తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఆస్తులను తన పేరిట బదిలీ చేయాలని నా భార్య కూడా తరచూ గొడవలు పెట్టుకునేది. ఈ విషయంపై ఆమె, ఆమె కుటుంబసభ్యులు నన్ను మానసికంగా చిత్రహింసలకు గురిచేశారు. వారు చెప్పినట్లు చేయకపోతే నా కుటుంబసభ్యులపై కూడా కేసులు పెడతామని బెదిరించారు' అని మోహిత్ ఆ వీడియోలో చెప్పాడు. అంతేగాక 'తన ఆస్తి విషయంలో మా మధ్య నిత్యం గొడవలు జరుగుతున్నాయి. నా కుటుంబం గురించి నేను ఎంతో ఆందోళన చెందుతున్నాను. వారి వేధింపులు తట్టుకోలేక పోతున్నా. అమ్మానాన్న నన్ను క్షమించండి. నేను చనిపోయాక కూడా న్యాయం జరగకపోతే నా బుడిదను కాలువలో కలుపండి' అని వీడియోలో ఆవేదన వ్యక్తంచేశాడు.

# రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- మహదేవపురం ఎత్తిపోతల పథకం – సాగునీటి సరఫరాలో చరిత్రాత్మక ముందడుగు

ఖమ్మం,ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):మధిర మండల పరిధిలోని మహదేవపురం గ్రామంలోని వైరా నదిపై నిర్మితమైన ఈ ఎత్తిపోతల పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు.ఈ ప్రాంత రైతుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసినట్టయింది. ఈ పథకం ద్వారా 16.40 క్యూసెక్కుల సాగునీరు అందుబాటులోకి వచ్చి, 952 ఎకరాల వ్యవసాయ భూములకు జీవనాధారం అందించనుంది.ఇది కేవలం నీటి సరఫరా మాత్రమే కాకుండా,రైతు జీవితాల్లో ఒక దీర్ఘకాలిక మార్పుని తీసుకురానుంది.

**ప్రయోజనాలు:**

నీటి కొరత నివారణతో పంటల దిగుబడి పెరుగుతుంది రైతులు ధాన్యం, పండ్లు, కూరగాయల వంటి వివిధ పంటలకు మారేందుకు వీలవుతుంది ఉపాధి అవకాశాలు పెరిగి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది జలవనరుల సమర్థవంత వినియోగానికి ఇది ఉత్తమ ఉదాహరణ.ఈ ప్రాజెక్టు వలన రైతు కష్టానికి ఫలితంగా పండిన పంటలు,వృద్ధి చెందిన ఆదాయం,మెరుగైన జీవన ప్రమాణాలు అనే మూడు ముఖ్యమైన మార్గాల్లో అభివృద్ధి కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








## 29వ వార్డులో ఘనంగా సిఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**విశాఖపట్నం,ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం ):**29 వ వార్డు టీడీపీ పార్టీ అధ్యక్షులు అయినటువంటి ఊరుకుటి గణేష్ ఆధ్వర్యంలో సీతంరాజు సుధాకర్ యొక్క అదేశలు మేరకు నారా చంద్రబాబు నాయుడు యొక్క 76 వ పుట్టినరోజు పండుగ ను పరస్కరించుని 29 వ వార్డు నందు గల జగదాంబ జంక్షన్ మరియు కింగ్ జర్జి హాస్పిటల్ నందు పలు సేవ కార్యక్రమాలు చేపట్టారు. కూటమి నాయకులు అందరూ కలిసి జగదాంబ జంక్షన్ 29 వ వార్డు పరిధిలో గల మహిళలకు చీరలు మరియు పళ్ళు పంపిణీ చేసారు. ఊరుకుటి నారాయణ రావు గారు కార్పొరేటర్ మరియు బుధల అనురాధ 29 వ వార్డు జనసేన మన్యాల శ్రీనివాస్ 29 వ వార్డు ప్రెసిడెంట్ అంగటి శ్రవణ్ కుమార్ బీజేపీ ప్రెసిడెంట్ శేఖర్ మరియు తెలుగుదేశం పార్టీ కు చెందిన సీనియర్ నాయకులు సమక్షంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి.

## బంజారాలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

**ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**

**ఖమ్మం,ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిషత్ కార్యాలయ ప్రాగణం నందు శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ బోగ్ బండార్ వేడుకల్లో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు.వారితోపాటు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ తో కలిసి బంజారా ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ బంజారాలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు 1975 కు ముందు లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్ లేదని, స్వర్గీయ నూకల రామచంద్రారెడ్డి గారి ప్రత్యేక చొరవతో ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ తో మాట్లాడి లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించడం జరిగిందని చెప్పారు. బంజారాలు భాష,సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడి భావి తరాలకు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జెన్నా రెడ్డి, భరత్ చంద్రారెడ్డి నాయకులు నూకల అభినవ రెడ్డి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్,వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, గంధసిరి అంబరీష్,పి రఘువీరారెడ్డి,కొంపెల్లి శ్రీనివాసరెడ్డి,భానోత్ రామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఊషన్నపల్లిలో పాఠశాల వార్షికోత్సవం.

**అలరించిన పాఠశాల పిల్లల నృత్య విన్యాసాలు.**
**ప్రతిభ చాటిన పిల్లలకు ప్రశంసా పత్రాలు పంపిణీ.**

**పెద్దపల్లి బ్యూరో,ఏప్రిల్20(ప్రజాక్షేత్రం ):**పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లిలోని ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (స్వయం అభ్యసన కేంద్రం)లో పాఠశాల వార్షిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు రకరకాల,రంగు రంగుల దుస్తులు ధరించి,అందంగా ముస్తాబయ్యారు.స్వాగతం అనే పాటతో ప్రారంభించి ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి పాట వరకు మొత్తం 18 వివిధ రకాల పాటలకు నృత్యం చేస్తూ పిల్లలు చూపరులను ఆనందంలో ముంచెత్తారు.నృత్యకారులు (కొరియో గ్రాఫర్లు) దాసరి శ్రీనివాస్(చిరంజీవి),తాండ్ర ప్రిన్సి,కరుణశ్రీ ల ఆధ్వర్యంలో దేశభక్తి,శాస్త్రీయ,పల్లె పాటలు,సినిమా,సందేశాత్మక గీతాలకు చిన్నారులు అలవోకగా స్టెప్పులు వేస్తూ అందరినీ ఆశ్చర్యపరిచారు.తమ పిల్లలు ప్రదర్శిస్తున్న నృత్య భంగిమలు వీక్షించిన తల్లిదండ్రులు సంతోషంతో పొంగిపోయారు.నృత్యాలు చేస్తూనే పిల్లలు మధ్యలో వివిధ పాఠ్యాంశాలకు సంబంధించిన పద్యాలు,పాటలు పాడారు.పాఠాలు,పాఠ్యాంశాలపై స్కిట్లను చేసి,ప్రదర్శించారు.అనంతరం పాఠశాలకు ఎక్కువ రోజులు హాజరైన వారు ,వార్షిక పరీక్షల్లో అత్యధికంగా మార్కులు సాధించిన పదిమంది బాల బాలికలను గుర్తించి వారికి ఎంఈఓ సిరిమల్ల మహేష్,ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య,టీచర్లు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో పాటు ఇలాంటి వివిధ వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని,తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు.మరో ముఖ్య అతిథి విశ్రాంత ఉపాధ్యాయుడు కేతిపల్లి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య తన శిష్యుడని,అంకిత భావంతో పని చేస్తూ పాఠశాల అభివృద్ధికి,పిల్లల సర్వతోముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు.ఈర్ల సమ్మయ్య విద్యా పరమైన సేవలను ఊషన్నపల్లి గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని మహేందర్ రెడ్డి కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలకు బెస్ట్ స్కూల్ అవార్డు వచ్చిందని,జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అన్ని విషయాల్లో పాఠశాల పిల్లల్ని అద్భుతంగా తయారు చేస్తున్నామని,పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని తల్లిదండ్రులను కోరారు.కార్యక్రమంలో ఎంఈఓ మహేష్,విశ్రాంత ఉపాధ్యాయుడు కేతిపల్లి మహేందర్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య,ఎపిసి చైర్ పర్సన్ పెండ్లి స్వరూప,ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్,కొంకటి శ్రీవాణి,బండారి స్రవంతి,డ్యాన్స్ మాస్టర్లు దాసరి శ్రీనివాస్,తాండ్ర ప్రిన్సి,కరుణశ్రీ,ముసుకు మధుకర్,కొమ్ము నరేష్,వెంకటేష్,ప్రదీప్,రాజయ్య,సంపత్,రవి,పిల్లలు వారి తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు, పలువురు పాల్గొన్నారు.




## వైభవంగా సత్తమ్మ తల్లి మరిడిమాంబ అమ్మవారి పాదాలు ప్రతిష్ట.

- పసుపు కుంకుమలతో భక్తులు ప్రత్యేక పూజలు
- పొలిమేర దేవత గా అమ్మవారికి ఎనలేని ఖ్యాతి

**సింహాచలం,ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**సింహాద్రి నాథుడు సోదరి,అడవివరం శ్రీనివాస్ నగర్ పరిసర 14 గ్రామాల ప్రజల పొలిమేర దేవతగా పూజలు అందుకుంటున్న శ్రీ సత్తెమ్మ తల్లి మరిడిమాంబ అమ్మవారి పాదాల ప్రతిష్ట అత్యంత వైభవంగా జరిగింది. ఆదివారం తెల్లవారుజామున తొలుత అమ్మవారి ఆలయంలో నూతన పాదాలు ఉంచి ఆలయ అర్చకులు రాళ్ళపల్లి కృష్ణ కార్తీక్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదమంత్రాలతో మృదు మధుర మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా నూతన పాదాలను ప్రధాన రహదారి వద్దకు తీసుకువచ్చి. అక్కడ అందంగా తీర్చిదిద్దిన స్థలంలో శుభ ముహూర్తంన ప్రతిష్టించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు విశేష పూజలు జరిపించారు. భక్తులంతా అమ్మవారి పాదాలకు పసుపు కుంకుమలతో పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నూతనంగా ఏర్పాటు చేసిన పాదాలు ప్రతిష్ట పూజలో వార్డు కార్పొరేటర్ రాపర్తి కన్నా ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షులు పి వెంకట్రావు, ఉపాధ్యక్షులు గంట్ల కనకరాజు జాయింట్ సెక్రటరీ బలిరెడ్డి శ్రీనివాసరావు వ్యాపార వేత్తలు బీవీ కృష్ణారెడ్డి,లంక సత్తిబాబు దాత కోరుకొండ వరాహ నరసింహం గౌరీ. దంపతులు అమ్మవారిని దర్శించుకుని నూతన పాదాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీను బాబు అధ్యక్షులు వెంకటరావు లు మాట్లాడుతూ ఇక నుంచి ప్రధాన రహదారి మీదుగా వెళ్లే అప్పన్న భక్తులు, ఆయా గ్రామాల ప్రజలు ఇలా అంతా అమ్మవారి పాదాలు వద్ద దర్శనం తో పాటు పూజలు చేసుకోవచ్చునన్నారు..పొలిమేర దేవతగా పూజలు అందుకుంటున్న సత్తెమ్మ మరిడిమాంబ అమ్మవారు పరిసర గ్రామాల్లో ఎంతో ప్రాచుర్యం పొందారని వీరు తెలిపారు. ఊరు పొలిమేరలో ఉండి గ్రామాల ప్రజలను రక్షించే దేవతగా సత్తెమ్మ తల్లి మరిడిమాంబ నిత్యం పూజలు అందుకుంటున్నట్లు గంట్ల శ్రీనుబాబు ఈ సందర్భంగా చెప్పారు.




## ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

- 75కేజీల భారీ కేక్ ని కట్ చేసిన టిడిపినేత డా.కంచర్ల
- మిఠాయిలు,పళ్లరసం పంపిణీ

**విశాఖపట్నం,ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం విశాఖ తూర్పు నియోజకవర్గంలోని ఆరిలోవ ట్రస్ట్ కార్యాలయంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు, నిరుపేదల మధ్య ఈ వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్(డబ్ల్యూజెడబ్ల్యూఏ) జాతీయ అధ్యక్షులు, ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ అధినేత,విశాఖ విద్యా దాత, సీనియర్ టిడిపి నాయకులు డా.కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ,పరిపాలనా ధక్షుడు నారాచంద్రబాబునాయుడుని.. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నఆంధ్రప్రదేశ్ శుభిక్షంగా పేదలకు సంపూర్ణ సంక్షేమం అందుతున్న రాష్ట్రంగా పేరుపొందిందన్నారు. చంద్రబాబుకి ఆ షిర్డీ సాయినాధుడు ఆయురారోగ్యాలు ఇచ్చి ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించేలా దీవించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. విజన్ ఉన్న నాయకుడి పరిపాలన దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా నిలబెట్టే స్థాయికి చేరుకుంటుందని కొనియాడారు.రాష్ట్రాన్ని పరిపాలంచే నాయకుడు ముందుచూపు, సమయస్ఫూర్తి ప్రజల సంక్షేమానికే ఉపయోగపడుతందనడానికి సీఎం చంద్రబాబు సుపరిపాలన ఒక నిదర్శనంగా చెప్పుకొచ్చారు. ప్రతీ ఏటా మాదిరిగా గానే ఈ ఏడాది కూడా ఆయన పుట్టిన రోజు భారీ కేక్ ను కట్ చేయడంతోపాటు, నిరుపేదేలకు ద్రాక్షరసం, మిఠాయిలు పంపిణీ చేసి తూర్పు నియోజకవర్గంలో వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.ఏటా నిర్వహించినట్టుగా ఈ ఏడాది చేపట్టిన జన్మదినోత్సవ కేక్ కటింగ్ లో 75 కేజీల కేక్ నికట్ చేశామని.. ప్రతీ ఏడాదికి ఒక కేజీ చొప్పున పెంచుకుంటూ వస్తున్నామన్నారు.అంతకు ముందు ఆరిలోవ ఆలయాల్లో చంద్రబాబుపేరులో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హేపీ బర్త్ డే టూ యూ సీఎం చంద్రబాబు సర్ అంటూ కార్యకర్తలు, నాయకులు చంద్రబాబుకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు నాగు,అరుణ,సుధీర్,ఆరిలోవ ప్రాంత టిడిపి నాయకులు, పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## ఆర్జేసి కృష్ణ కు కల్వకుంట్ల కవిత పరామర్శ

**ఖమ్మం,ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**

ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత,ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తో కలిసి కాలి గాయం నుండి కోలుకుంటున్న ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు ఆర్జేసి కృష్ణ ను ఆదివారం పరామర్శించారు. ఈసందర్భంగా కృష్ణ పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బానోతు హరిప్రియ,బానోతు చంద్రావతి, మదన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.



## నూజివీడు పట్టణంలో ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు


**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 20 (ప్రజాక్షేత్రం ):**నూజివీడు పట్టణంలో గల రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు కార్యాలయం నందు సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుచూపు అనే పదానికి అయన పర్యాయ పదం,అసాధ్యాలను సుసాధ్యాలు చేయగల నేర్పరితనం,సంస్కరణల అమలులో దూకుడు, సంక్షోబాలనే అవకాశాలుగా మలుచుకునే సమరయోధులు, నాడు విజన్ 2020తో ప్రపంచం దృష్టిని ఆకర్షించి నేడు స్వర్ణాంధ్ర 2047తో మరోసారి తెలుగువారి సత్తాను ప్రపంచానికి చాటిన తెలుగుతేజం,విశ్వవిఖ్యాత పద్మభూషణ్ తెలుగుదేశం పార్టీ సృష్టికర్త డా.నందమూరి తారక రామారావు అడుగుజాడల్లో నడుస్తూ ఆయన కన్న కలలను సాకారం చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం,ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**

ఎదులాపురం మున్సిపాలిటీ,వరంగల్ క్రాస్ రోడ్ కు చెందిన పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి పుష్ప దంపతుల కుమారుడు శ్రవణ్ కుమార్ సాయి పరిమళ వివాహ వేడుక కార్యక్రమం గొల్లచర్ల క్రాస్ రోడ్ లోనీ శ్రీ సాయి గార్డెన్స్ నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాల్లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు బాణాల లక్ష్మణ్,ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు రాయల కృష్ణవేణి, ఎదులాపురం పురపాలక కాంగ్రెస్ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి ,సురేందర్ రెడ్డి,సతీష్,సత్తార్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## వలిగొండ మండల వ్యాప్తంగా ఈదురు గాలులతో కూడిన బీకర వర్షం

**విరిగిపడ్డ చెట్లను తొలగించిన పోలీసులు**

**వలిగొండ,ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలంలో వర్షం బీభత్సం సృష్టించింది. ఆదివారం సాయంత్రం బోనగిరి చిట్యాల ప్రధాన రహదారి టేకుల సోమవారం గ్రామంలో, ఈదురు గాలులతో చెట్లు రోడ్డుకు అడ్డంగా విరిగి పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు, సమాచారం అందుకున్న వెంటనే వలిగొండ ఎస్సై యుగంధర్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని,జెసిబి సహాయముతో రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించారు.ట్రాఫిక్ క్లియర్ చేసి వాహనదారులకు ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలు చేపట్టిన పోలీసులను పలువురు అభినందించారు.



# భూ భారతి,కొత్త చట్టం పై రైతులకు అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**కొత్త చట్టం ద్వారా రైతులకు మేలు అని తెలిపిన జిల్లా కలెక్టర్**

**నిజామాబాద్,ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి దోహదపడుతుందని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పేర్కొన్నారు. ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ ఆలూర్ మండల కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన అవగాహన సదస్సుల్లో పాల్గొన్న ఆయన,రైతులకు నూతన చట్టంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు వెల్లడించారు .ఈ చట్టం ద్వారా భూములపై పూర్తి యాజమాన్య హక్కులు రైతులకు లభిస్తాయని,భూ హక్కుల భద్రతతో పాటు వివాదాల నిరోధానికి ఇది చారిత్రక మార్గదర్శకమని ఆయన అన్నారు.ప్రస్తుతానికి రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలవుతున్న ఈ చట్టం,మే మొదటి వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలవుతుందని వెల్లడించారు. రెవెన్యూ అధికారులు గ్రామాలకు వచ్చి ప్రత్యక్షంగా అర్జీలు స్వీకరించి, నిర్ణీత కాలంలో పరిష్కారం అందించనున్నట్లు చెప్పారు.భూ వివాదాల్లో అప్పీల్ చేసిన పేద రైతులకు ఉచిత న్యాయసహాయం అందించనున్నట్లు పేర్కొన్నారు.చట్టం అమలైన ఏడాది కాలంలో భూ సమస్యలపై ఫిర్యాదు చేసే అవకాశాన్ని రైతులకు కల్పించినట్లు తెలిపారు. రెవెన్యూ కార్యాలయాల్లో అన్ని రకాల భూముల రికార్డులు నమోదవుతాయని,ప్రతి రైతుకు ఆధార్ తరహాలో భూధార్ కార్డు కేటాయిస్తామని చెప్పారు.ఇంతకు ముందు ధరణిలో రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడంతో వచ్చిన సమస్యలకు భూభారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని వివరించారు. ఇకపై భూ సంబంధిత అన్ని విషయాలు భూభారతి పోర్టల్‌లో కనిపిస్తాయని,ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 వ తేదిన రికార్డులను అప్డేట్ చేయనున్నట్టు తెలిపారు. మధ్యవర్తులు, దళారులను ఆశ్రయించకుండా,ఎవరికీ డబ్బులు ఇవ్వకుండా రైతులు ప్రభుత్వంపై నమ్మకం పెట్టుకోవాలని సూచించారు. అసైన్‌మెంట్ భూములపై సమగ్ర మార్గదర్శకాలు త్వరలోనే విడుదల చేయనున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా రైతులకు భూ రికార్డుల సవరణ,భూముల రిజిస్ట్రేషన్,మ్యుటేషన్,సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాస్‌బుక్కులు, అప్పీల్ వ్యవస్థ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ధరణి పోర్టల్‌లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం సమగ్ర పరిష్కారం కలిగిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కిరణ్ కుమార్,ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్,తహసీల్దార్ రమేష్,ఎంపీడీఓ గంగాధర్, ఏవో రాంబాబు,ఎంఈహో నరేందర్,ఎంసీ ఆర్మూర్ చైర్మన్ సాయిబాబా గౌడ్,మాక్లూర్ పిఎసిఎస్ అశోక్ బూరుగుల, వైస్ మల్లారెడ్డి,ఆర్ ఐ అరవింద్,ఏఆర్ఐ రేణుక, స్థానిక అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం 18వ డివిజన్లో ఘనంగా సిఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**ఖమ్మం,ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ 18వ డివిజన్ నాయకులు రేపాల సీతారామయ్య ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటు మాజీ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు హాజరై భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి ఈరోజు వరకు కూడా జిల్లా ప్రజలకు కనబడుతున్నది నిస్వార్థ నాయకుడు సేవకుడు ప్రజా పరిపాలన అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు.ఇప్పటికి కూడా తెలుగుదేశం పార్టీకి పెద్ద ఎత్తున కార్యకర్తలు ఉన్నారని రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుత్తా సీతయ్య పార్లమెంట్ ఆడహక్కు కమిటీ సభ్యులు వడ్డెం విజయ్ గుండె పిన్ని నాగేశ్వరరావు డివిజన్ నాయకులు అత్తునూరి రాజు మల్లెల సత్యం శేఖర్ సాయి యువత పెద్ద ఎత్తున పాల్గొని టపాసులు కాల్చారు ఈకార్యక్రమంలో టీటిపి నాయకులు పాల్గొన్నారు.



## పలు వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆన్సర్ అయిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్.

**ఖమ్మం,ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలోత్ శివ సోదరుడు కోటేష్‌రేవతిల వివాహం నకు, కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన చల్ల నరసింహారావు కరుణమ్మ దంపతుల కూతురు పూజిత వెంకటేష్ ల వివాహానికి,కామేపల్లి మండలం పొన్నేకల్లు గ్రామానికి చెందిన కొయ్యడ తిరుమలి=పద్మ దంపతుల కుమారుడు వేణు,వరలక్ష్మి ల వివాహానికి.నేలకొండపల్లి మండలం భైరవుని పల్లి గ్రామానికి చెందిన పూజల రమణ భాగ్యమ్మ ల కుమారుడు ప్రశాంత్, దీపికల వివాహానికి మరియు ఖమ్మం నగరానికి చెందిన ధనియాకుల వెంకటేశ్వర్లు అచ్చమ్మల కుమారుడు సాయి ప్రసాద్,నవ్య ల వివాహ వేడుకలకు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గుగులోతు చింటూ మంద రాములు లక్కు బాసు,బొడ్డు లక్ష్మీనారాయణ, ఆలోతు శివ కవిరాజు భత్తుల వీరబాబు,చల్ల మల్లయ్య మున్నా భాస్కర్ దేరంగుల రామారావు దేరంగుల తిరపయ్య,చల్ల నాగేశ్వరరావు తిరుమల కొండ బాబు దండగల దేవేంద్ర,చెన్ను వెంకటయ్య,మల్లె బోయిన శ్రీను బి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నరసింహ దంపతులు.

**ఉప్పల లింగస్వామి**

**నారాయణపురం,ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**సంస్థాన్ నారాయణపూర్ మండల పరిధిలోని వెంకంబావితండా గ్రామానికి చెందిన పానుగోతు రాజు నాయక్ వసంత దంపతుల కుమార్తె భూమిక మోహన్ నాయక్ వివాహం శ్రీ వెంకటేశ్వర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఈ వివాహ వేడుకకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నరసింహ దంపతులు&ఉప్పల లింగస్వామి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, గునిగంటి రాజు,ఆంధ్రప్రభ రిపోర్టర్ కొండ శ్రీకాంత్ గౌడ్, నమస్తే తెలంగాణ రిపోర్టర్ పాష,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు,యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, ఏపూరి బిక్షమయ్య,బన్నీ, మున్న తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేట్ సెలూన్ లను అడ్డుకోవాలి

**నాయి బ్రాహ్మణుల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం**

**వలిగొండ,ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**నాయి బ్రాహ్మణుల జీవితాలను చిన్నాభిన్నం చేసే విధంగా వస్తున్న కార్పొరేట్ సెలూన్ లను ప్రభుత్వం అడ్డుకట్ట వేసి నాయి బ్రాహ్మణులను ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల భిక్షం ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో రాచమల్ల తిరుపతయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన నాయి బ్రాహ్మణ సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం అధికంగా నిధులు కేటాయించాలని, రూ.100 కోట్ల విద్యుత్ బకాయిల సబ్సిడీకి ప్రభుత్వం ప్రత్యేక జీవో తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.నాయి బ్రాహ్మణ స్త్రీలకు బ్యూటీ పార్లర్ శిక్షణ ఇవ్వాలని వారి సంక్షేమానికి ప్రత్యేకంగా రూ.500 కోట్ల నిధులను కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.గత ప్రభుత్వం ఇచ్చిన విధంగా బీసీ బంధు లాగా ప్రత్యేక పథకాన్ని ఇవ్వాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకంలో నాయి బ్రాహ్మణులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి,వృత్తి నైపుణ్యం పెంచుకునే విధంగా శిక్షణ ప్రభుత్వం ఇవ్వాలని ఆయన కోరారు.అదేవిధంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, వివిధ దేవాలయాల కళ్యాణకట్టలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన అన్నారు. తెలంగాణలోని ప్రతి ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ లలో సెలూన్ నెలకొల్పే విధంగా గ్రామీణ పట్టణ ప్రాంత నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక అవకాశం కల్పించాలని అన్నారు.అతి త్వరలో గ్రామ గ్రామాన గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకొని ఆగస్టులో జిల్లా కమిటీని ఎన్నుకుంటామని ఆయన అన్నారు. నంతరం వేముల బిక్షంను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగెల్లి వలి, నాగెల్లి రాములు ,నాగెల్లి పాండు,నాగెల్లి కృష్ణ,నాగలి నగేష్,కడారి దయాకర్,నాగెల్లి ప్రభాకర్,రాచమల్ల విజయ్, జంపాల భార్గవ్,రాచమల్ల ప్రభాకర్,రాచమల్ల మహేష్, జంపాల మధు,రాచమల్ల వినోద్,నాగెల్లి భాను, ప్రజ్ఞాపురం విగ్నేష్,రాసమల్ల ఉమాపతి ,దడిపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ ను సన్మానించిన విలేకరులు

**తమ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ని కోరిన జర్నలిస్టులు**

**నిజామాబాద్,ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**ఆలూర్ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన భూభారతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక విలేకరులు కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు.విలేకరులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లుతూ,రిపోర్టర్లకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని,అలాగే ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కలెక్టర్ హనుమంతు ఈ అభ్యర్థనకు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ప్రజాక్షేత్రం జిల్లా ప్రతినిధి గంధం చిరంజీవి,దిశా విలేకరి ఆమందు సంజీవ్,వి24టీవీ రిపోర్టర్ ఏశ్వాని నితీష్ తదితరులు పాల్గొన్నారు.



## యేసు క్రీస్తూ మరణం పై విజయమే 'ఈస్టర్"

**బేతెస్థ సంఘంలో పాదశుద్ది నిర్వహించిన బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా,బేతెస్థ మినిస్ట్రీ వ్యవస్థాపకులు**

**చివ్వేంల,ఏప్రిల్ 20 (ప్రజాక్షేత్రం):**సూర్యాపేట పట్టణ కేంద్రంలోని 4 వ వార్డు నందు బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ప్రపంచ క్రైస్తవులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మరణంపై యేసు గెలిచిన విజయోత్సవంగా యేసుక్రీస్తు పునరుత్థానాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఈస్టర పండుగ జరుపుకుంటారనీ అన్నారు.ప్రపంచం మొత్తంలో కాలిగా వున్నా సమాధి ఒక్క యేసుక్రీస్తు ప్రభుదే అనీ కొన్ని వేల సంవత్సరాల క్రితం ఎంతో మంది ప్రవక్త లు ప్రవచించిన విదంగా ఆయన ఈ లోకానికి వచ్చి సిలువ వేయబడి చనిపోయి తిరిగిలేచడని అన్నారు.అనంతరం చర్చ్ లో యేసు ప్రభు శిష్యుల పాదాలు కడిగి సేవా చేసిన విధంగా ఈ రోజు సంఘం లో పాదశుద్ధి కార్యక్రమం చేసి మాదిరి చూపించారు.ఈ కార్యక్రమం లో యేసుపాదం,బాబు,కిరణ్, భాస్కర్,జానయ్య,సురేష్, పేతురు,అంజి తదితరులు పాల్గొన్నారు.



## పాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్**

**వలిగొండ,ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**ఏప్రిల్ 24వ తేదీన ఆలేరు పట్టణంలో జరుగు పాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్ పాల రైతులకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని కేర్చిపల్లి మధిర ఈర్లగడ్డ సొసైటీలో రాష్ట్ర సదస్సు కరపత్రాన్ని పాల రైతులతో కలిసి ఆయన విడుదల చేసి మాట్లాడుతూ విజయ డైరీ,మదర్ డైరీ పాల రైతులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రభుత్వం ప్రకటించినటువంటి ఇన్సెంటు ఐదు రూపాయలను చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. జిల్లావ్యాప్తంగా ఉన్న పాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కందడి సత్తిరెడ్డి,పాల రైతుల చైర్మన్ కందగట్ల సాయి రెడ్డి, దయ్యాల మల్లేశం,దయ్యాల సత్య రాములు,లోడే యాదయ్య,కళ్లెం కృష్ణారెడ్డి, కందడి నర్సిరెడ్డి,గుండు బాల్ రెడ్డి,దయ్యాల బుచ్చయ్య, ఏనుగు సత్తిరెడ్డి ,ఉంగరాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## క్రీడాకారులకు చాకలి మల్లేశం ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ


**శంకర్ పల్లి ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి సింగాపురం వార్డుకు చెందిన స్నేహ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులకు ఆదివారం చాకలి మల్లేశం దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం క్రికెట్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు తన వంతు సాయం ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు దశరథ్, మల్లేష్, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, సతీష్ కుమార్, సాయికుమార్, మహేందర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు

**నాంపల్లి,ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**

నాంపల్లి మండల పరిధిలోని వడ్డపల్లి గ్రామానికి చెందిన వట్టికోటి శేఖర్ ప్రమాదవశాత్తు లారీనీ వెనకనుండి ఢీకొని గత కొద్ది రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకున్న నాంపల్లి మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడుదోడ్ల రవీందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో వడ్డపల్లి మాజీ సర్పంచ్ బుషిపక నాగేష్ లీలప్రియ, వట్టికోటి సుధాకర్,మునుగోడు జాగృతి నాయకులు వట్టికోటి నర్సింహా,సత్తయ్య, పాండు, వెంకటయ్య,గొల్లకొండ యాదయ్య,బిఆర్ఎస్ నాయకులు మాజి సర్పంచ్, గ్రామ శాఖ అధ్యక్షుడు జెట్టబోయిన శ్రీశైలం,వట్టికోటి నరేష్(గౌరారం)తదితరులు పాల్గొన్నారు.



## నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ కు ఘన సన్మానం

**చౌటుప్పల్,ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ లో నూతనంగా డైరెక్టర్ గా నియమితులైన పబ్బు శ్రీకాంత్ గౌడ్,చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,పూలమాల వేసి శాలువా తో సత్కరించి అభినందించడం జరిగింది. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు శ్రీ పెద్ది సుధాకర్ శర్మ పంతులు ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దండ



అరుణ్ కుమార్,అన్నెమోని గోవిందరాజు,మామిడి రాములు,మునుకుంట్ల జంగయ్య,జక్కర్తి శేఖర్, మామిడి శివ కుమార్, మొగుదాల రాకేష్,అన్నెమోని శివాజీ,వర్కాల ప్రసాద్, బత్తుల వికాస్,సారథి తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బత్తుల సిద్దేశ్వర్ ఆమరణ దీక్ష.. జాజుల శ్రీనివాస్ గౌడ్ కీలక డిమాండ్

**తెలంగాణ బ్యూరో ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):** బీసీ రిజర్వేషన్లు పెంచాలని కోరుతూ ఢిల్లీలో బత్తుల సిద్దేశ్వర్ చేస్తున్న ఆమరణ దీక్షపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంటూ బీసీలకు విద్యా, ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తమిళనాడు తరహా లో 9వ షెడ్యూల్లో చేర్చి బీసీ రిజర్వేషన్ల కు రాజ్యాంగ భద్రత కల్పించాలనే డిమాండ్ తో గత 20 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారని తెలిపారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం వారితో చర్చించి ఆయన దీక్షను విరమింప చేయాలని కోరారు. అసెంబ్లీలో చేసిన బిల్లుకు రాష్ట్ర బిజెపి మద్దతు తెలిపిందని, కానీ కేంద్ర బిజెపి మాత్రం రాష్ట్ర బిజెపి నిర్ణయానికి విరుద్ధంగా బీసీ బిల్లును ఆమోదించకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికే నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర ఆరోగ్యం క్షీణించిందని, తక్షణమే కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు సిద్దేశ్వర తో మాట్లాడి దీక్ష విరమింప చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే ఆయనకు ప్రాణ అని కలిగే ప్రమాదం ఉందని ఏమి జరిగిన బీజేపీ



రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో రైతుల కుటుంబాల్లో ఆనందం

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సుల్తానాబాద్, ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):** కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న రైతు రుణమాఫీ, రైతు భరోసా,సన్న వడ్లకు బోనస్ వంటి సంక్షేమ పథకాలతో రైతుల కుటుంబాలలో ఆనందం వెల్లివిరుస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే సి.హెచ్ విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలంలోని కనుకుల, రామునిపల్లి గ్రామాలలో కనుకుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెద్దపల్లి శాసనసభ్యులు సి.హెచ్ విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వ్యవసాయ రంగానికి ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయని సమాజంలో రైతులకు కూడా గౌరవం పెరిగిందని అన్నారు.తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ధాన్యం ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ వంటి సంక్షేమ పథకాల వల్ల రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ కోట వీణ రాజ మల్లారెడ్డి, సీఈఓ బొంగోని శంకర్, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసిలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు భవనంపై నుంచి పడి కార్మికుడు మృతి

**శంకర్ పల్లి ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):** ప్రమాదవశాత్తు ఓ భవనం పైనుంచి ఓ కార్మికుడు మృతి చెందిన సంఘటన మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. బీహార్ రాష్ట్రానికి చెందిన బి కాష్ కుమార్(24) నగరంలోని ఫిరోజ్ గూడ లో ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. నాలుగైదు రోజులుగా శంకర్ పల్లి మండలం దొంతాన్ పల్లి వద్దగల ఇక్ఫాయి కళాశాలలో ని బాలుర వసతిగృహం ఆరో అంతస్తులో గల వాటర్ ట్యాంక్ మరమ్మతులు చేస్తున్నాడు. శనివారం సాయంత్రం ప్రమాదవశాత్తు మరమ్మతు పనులు చేస్తూ కింద పడి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే తీవ్ర గాయాలైన బికాష్ కుమార్ ను శంకర్ పల్లి లోని లలిత హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం తరలించగా ఆసుపత్రి వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు ధృవీకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మోకిలా సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరబాబు తెలిపారు. మృతుడి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



# మణికొండ లో వాల్యూ గోల్డ్ 6వ బ్రాంచ్ ప్రారంభం

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**

హైదరాబాదు నగరానికి చెందిన 1901 సంవత్సరంలో ప్రారంభమైన కాప్స్ గోల్డ్ కి చెందిన వాల్యూ గోల్డ్ ఆదివారం నాడు మణికొండ మున్సిపాలిటీ పరిధిలో తమ ఆరో శాఖను వాల్యూ గోల్డ్ మేనేజింగ్ డైరెక్టర్ అభిషేక్ చందా చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ అభిషేక్ చందా మాట్లాడుతూ.... మణికొండ మున్సిపాలిటీ పరిధిలో వాల్యూ గోల్డ్ ఆరవ శాఖను ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. త్వరలో ఏఎస్ రావు నగర్ ఏడవ శాఖతో ఈ విస్తరణ మా కస్టమర్లను మాపై ఉంచిన నమ్మకాన్ని బంగారం అమ్మకం బంగారం రుణ విడుదల సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడంతో పాటుగా పారదర్శకంగా ప్రతి ఫలదాయకంగా మార్చాలనే మా నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. తమ విలువైన కస్టమర్లకు అత్యుత్తమ సేవలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఉన్నత విద్యా వ్యాపారం ఆరోగ్య అవసరాల కొరకు బంగారం ఒక అద్భుతమైన ఆస్తి అలాంటి బంగారాన్ని అవసరానికి సరైన ధరలో అమ్ముకోవడానికి మా వాల్యూ గోల్డ్ మంచి వేదిక అన్నారు. వాల్యూ గోల్డ్ లో బంగారం మార్పిడి ప్రక్రియ అనేది ఎటువంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా జరుగుతుంది, కస్టమర్ తమ బంగారాన్ని తీసుకువచ్చి స్వచ్ఛత కోసం పరీక్షించిన తర్వాత వారి ఖాతాలోకి తక్షణమే నగదు బదిలీని చేస్తారు. అదే రీతిలో తాకట్టు పెట్టిన బంగారం కు సంబంధించి పత్రాలను పరీక్ష చేసి, భౌతికంగా ధృవీకరించిన తర్వాత తాకట్టు పెట్టిన బంగారం తక్షణమే విడుదల చేస్తారు. అనంతరం మార్కెట్ విలువ ప్రకారం మొత్తం నగదు మొత్తం బదిలీ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో వాల్యూ గోల్డ్ బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నెల్లికుదురులో గ్రంధాలయ నిర్మాణం చేపట్టాలి

- **సీనియర్ జర్నలిస్ట్ బొడ్డు అశోక్**
- **రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ రియాజ్ కు వినతి పత్రం**



**నెల్లికుదురు ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):** నెల్లికుదురు మండల కేంద్రంలో గ్రంథాలయం శిథిలావస్థలో ఉందని, నూతన గ్రంథాలయాన్ని నిర్మించి అప్ గ్రేడ్ చేయాలని సీనియర్ జర్నలిస్ట్,డి ఎం జే యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ కోరారు. ఆదివారం హనుమకొండ హరిత కావేరి హోటల్లో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ రియాజ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. నెల్లికుదురు మండల కేంద్రంలో దశాబ్దాల కాలంగా శాఖ గ్రంధాలయం శిథిలావస్థలో ఉన్న పట్టించుకునే నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. రాను రాను పాఠకుల సంఖ్య తగ్గిందన్నారు వర్షాకాలం వస్తే పరిస్థితి అత్యంత దారుణమని, దేశ గతిని మార్చే పుస్తకాలు తడిసి ముద్ద అవుతున్నాయని, తక్షణమే గ్రంధాలయాన్ని నిర్మించి అప్ గ్రేడ్ చేయాలని కోరారు. చారిత్రాత్మక ప్రాంతంలో గ్రంధాలయాన్ని నిర్మాణం చేపట్టాలని కోరగా సానుకూలంగా స్పందించిన చైర్మన్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# ముఖ్య అతిథులు కూర్చునే ప్లేస్ కోసం రగడ..!



**తాండూరు ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):** తాండూరు భద్రేశ్వరుడి జాతర ఉత్సవ భాగంగా రథోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులు కూర్చునే ప్లేస్ కోసం నాయకుల మధ్య వివాదంతో మాటామాటా పెరిగి వాగ్వాదం చోటు చేసుకుంది. భద్రేశ్వరుడి జాతర బ్రహ్మోత్సవ జాతర వేడుకలలో ప్రధాన ఘట్టమైన రథోత్సవ వేడుకలలో శనివారం అర్ధరాత్రి తెల్లవారుజాము వరకు జరిగిన ఈ వేడుక అత్యంత వైభవంగా కొనసాగింది. అయితే వేడుక ప్రశాంత వాతావరణంలో జరిపేందుకు పోలీసులు పటిష్టమైన బందోవస్థను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులను మాత్రమే అనుమతించారు. వారి అనుచరులను ఏమాత్రంఅనుమతించలేదు. ఈ క్రమంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, అనుచరులను లోపలికి అనుమతించలేదు. అక్కడ కొంత పోలీసులకు నాయకులకు మధ్య మాటల యుద్ధం నెలకొంది. మరోవైపు రోహిత్ రెడ్డి ని మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పక్కల కూర్చోవాలని పట్టు పట్టారు. దీంతో అక్కడ కొద్దిగా ఉధృతంగా తలపించింది. ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి జోక్యం చేసుకొని పక్కకు కూర్చోవాలని పట్టుబడ్డారు. దీంతో శాంతించిన రోహిత్ రెడ్డి తాను అవసరం ఉన్న చోట కూర్చోవడం జరిగింది. దీంతో ఉధృతం సర్దు మునిగింది.

# ఇక్రిశాట్ లో మరో చిరుత!

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**

హైదరాబాదు నగరానికి చెందిన 1901 సంవత్సరంలో ప్రారంభమైన కాప్స్ గోల్డ్ కి చెందిన వాల్యూ గోల్డ్ ఆదివారం నాడు మణికొండ మున్సిపాలిటీ పరిధిలో తమ ఆరో శాఖను వాల్యూ గోల్డ్ మేనేజింగ్ డైరెక్టర్ అభిషేక్ చందా చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ అభిషేక్ చందా మాట్లాడుతూ.... మణికొండ మున్సిపాలిటీ పరిధిలో వాల్యూ గోల్డ్ ఆరవ శాఖను ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. త్వరలో ఏఎస్ రావు నగర్ ఏడవ శాఖతో ఈ విస్తరణ మా కస్టమర్లను మాపై ఉంచిన నమ్మకాన్ని బంగారం అమ్మకం బంగారం రుణ విడుదల సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడంతో పాటుగా పారదర్శకంగా ప్రతి ఫలదాయకంగా మార్చాలనే మా నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. తమ విలువైన కస్టమర్లకు అత్యుత్తమ సేవలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఉన్నత విద్యా వ్యాపారం ఆరోగ్య అవసరాల కొరకు బంగారం ఒక అద్భుతమైన ఆస్తి అలాంటి బంగారాన్ని అవసరానికి సరైన ధరలో అమ్ముకోవడానికి మా వాల్యూ గోల్డ్ మంచి వేదిక అన్నారు. వాల్యూ గోల్డ్ లో బంగారం మార్పిడి ప్రక్రియ అనేది ఎటువంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా జరుగుతుంది, కస్టమర్ తమ బంగారాన్ని తీసుకువచ్చి స్వచ్ఛత కోసం పరీక్షించిన తర్వాత వారి ఖాతాలోకి తక్షణమే నగదు బదిలీని చేస్తారు. అదే రీతిలో తాకట్టు పెట్టిన బంగారం కు సంబంధించి పత్రాలను పరీక్ష చేసి, భౌతికంగా ధృవీకరించిన తర్వాత తాకట్టు పెట్టిన బంగారం తక్షణమే విడుదల చేస్తారు. అనంతరం మార్కెట్ విలువ ప్రకారం మొత్తం నగదు మొత్తం బదిలీ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో వాల్యూ గోల్డ్ బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# దెందులూరు లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో సిఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 20 (ప్రజాక్షేత్రం):** దెందులూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో కూటమి నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేసి టిడిపి జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీఎం జన్మదిన వేడుకలను పురస్కరించుకొని దెందులూరులోని ప్రభుత్వ పాఠశాలలో విజన్ 2047,రాష్ట్ర అభివృద్ధి అంశాలపై ఏలూరు జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పెనుబోయిన మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు స్టడీ చైర్ లను బహుమతులుగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అందజేశారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు భగవంతుడు నిండు నూరేళ్ల ఆయుష్యులతో పాటు సంపూర్ణ ఆయురారోగ్యాలను అందించాలని,రాష్ట్రాన్ని సుభిక్షంగా,సంక్షేమంగా పరిపాలించే శక్తి సామర్థ్యాలను మరింతగా వారికి అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గంలోని మండలాల పార్టీల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు,యూనిట్ ఇన్చార్జిలు,సీనియర్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జంగారెడ్డిగూడెం లోని పలు లాడ్జిలలో డిఎస్పి రవిచంద్ర తనిఖీలు

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 20 (ప్రజాక్షేత్రం):** జంగారెడ్డిగూడెం పట్టణంలో ఉన్న పలు లాడ్జీలలో డీఎస్పీ రవిచంద్ర ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు చేశారు.లాడ్జిలకి చెందిన పుస్తకాలలో నమోదు చేసిన బస చేసే వారి వివరాలు పరిశీలించారు. లాడ్జిల సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ తో పాటు ఎస్సై జబీర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మల్లికార్జున స్వామి వారి దర్శనార్థం వచ్చిన ఎస్సీ ఎస్టి కమిషన్ చైర్మన్ వెంకటయ్య

**కొమురవెల్లి 20 ఏప్రిల్ (ప్రజాక్షేత్రం):** మల్లికార్జున స్వామి వారి దర్శనార్థం కుటుంబ సభ్యులతో దేవాలయానికి వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసుకున్నారు ఈ సందర్భంగా స్వామివారి ప్రసాదం శేష వస్త్రం అందించారు ఆలయ ఈవో శ్రీమతి అన్నపూర్ణ గారు స్వామి వారి చిత్రపటాన్ని అందించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ బుద్ధి శ్రీనివాస్ పర్యవేక్షకులు శ్రీరాములు సురేందర్ రెడ్డి స్థానిక ఎస్సై రాజు ఆలయ ప్రధానఅర్చకులు మహాదేవుని మల్లికార్జున్ ముఖ్య అర్చకులు ఆంజనేయులు ఉపప్రధాన అర్చకులు సాంబయ్య గారు ఉన్నారు



# శంకర్ పల్లి మున్సిపల్ అయ్యప్ప రెడ్డి గూడెం కాలనీలో జంట పాముల సంచారం...

**భయాందోళనలో ప్రజలు.**



**శంకర్ పల్లి ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):** శంకర్ పల్లి మున్సిపల్ కేంద్రంలో గల అయ్యప్ప రెడ్డి గూడెం కాలనీలో మూడు రోజులుగా, రెండు జంట పాములు ఒక పాడుబడ్డ ఇంటి బాత్రూంలో స్థావరం చేసుకొని ఉంటున్నాయి. ఈ యొక్క జంట పాములు మూడు రోజులుగా అక్కడే స్థావరం చేసుకొని ఉండగా చుట్టుపక్కల ఉన్నటువంటి ఇండ్లలో నివసించే ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల ఉంటున్నటువంటి ఇంటి యజమానులు మాట్లాడుతూ వేసవి కాల సెలవులు ఉండటం వలన మా యొక్క పిల్లలు ఈ యొక్క ప్రాంతంలోనే ఆడుకుంటున్నారని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో భయంగా ఉందని వాళ్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ యొక్క పాములు దాదాపుగా ఇంచు పావు లావు ,ఏడు ఫీట్ల పొడవు, ఉన్నాయని వాళ్ళు తెలిపారు. అధికారులు స్పందించి తక్షణమే ఈ పాములను బెడద నివారించాలని వాళ్లు వేడుకున్నారు.

# భూ భారతి తో భూములకు భరోసా...





- ఈ చట్టంపై ప్రజలు సంతోషం...
- భూ భారతి లో హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం..
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...
- అవగాహన సదస్సులలో కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ఏప్రిల్ 20 (ప్రజా క్షేత్రం)**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టంతో భూములకు భరోసా లభిస్తుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో భూభారతి నూతన చట్టంపై రైతులకు ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులలో కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. కలెక్టర్ భూభారతి చట్టం గురించి క్షుణ్ణంగా వివరిస్తూ కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం విధి విధానాలను రైతులకు తెలియజేశారు. భూభారతి చట్టం 2025 పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి కలిగి ఉండాలని సూచించారు. నూతన చట్టంలో భూ సమస్యలకు వెసులుబాటు పొందుపరచడం జరిగిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను స్థానిక రెవెన్యూ, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించే అవకాశం ఉన్నందున ఈ చట్టంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మ్యూటేషన్ ద్వారా వచ్చే సమస్యలను పరిష్కరించడం కోసం స్థానిక రెవెన్యూ అధికారులు దరఖాస్తు చేసుకున్న గ్రామాన్ని సందర్శించి వివరాలను పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి సర్వే నెంబర్, సరిహద్దులు, పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భూ భారతి లో హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తహశీల్దార్ ఇతర జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## నకిలీ చికిత్సలతో కోట్లాది రూపాయల స్కాం

# ఆసుపత్రి సేవలు నిలిపివేత

**కరీంనగర్, ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నిధులను దుర్వినియోగం చేసిన ఘోర అవినీతి స్కాం క్రమంగా వెలుగులోకి వస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 28 ప్రైవేట్ ఆసుపత్రులు నకిలీ కేస్‌షీట్లు, బిల్లుల ఆధారంగా వేలాది రోగులకు చికిత్స చేసినట్టు కోట్లకు పైగా నిధులు అక్రమంగా వసూలు చేశాయని సమాచారం .ఈ స్కాంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని సప్తగిరి ప్రైవేట్ ఆసుపత్రి కీలక పాత్ర పోషించినట్లు సిఐడీ విచారణలో వెల్లడైంది. 202223లోనే దవాఖానపై కేసు నమోదు చేసిన సీఐడీ అధికారులు పలుమార్లు దర్యాప్తు జరిపారు. అందులో నకిలీ చికిత్సలు, బిల్లులు, రోగుల హాజరు లేకుండానే నిధుల వసూలు వంటివి తేలడంతో స్కాం నిజమేనని నిర్ధారించారు.ఈ నేపథ్యంలో, మూడు రోజుల క్రితమే డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ (డిఆర్ఎ) సప్తగిరి ఆసుపత్రి అనుమతులను రద్దు చేస్తూ అధికారిక నోటీసులు జారీ చేసింది. అయితే, ఆసుపత్రి యాజమాన్యం ఈ నోటీసులను లెక్కచేయకుండా దవాఖానను యథావిధిగా నడుపుతున్నట్టు సమాచారం. దీంతో హుజూరాబాద్ డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ చందు నేతృత్వంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది శనివారం ఆకస్మికంగా దవాఖానపై దాడి నిర్వహించారు. తనిఖీల్లో వైద్యులు, నిర్వాహకులు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో వార్డులు, గదులు, చికిత్స కేంద్రాలను పరిశీలించి రికార్డులు సీజ్ చేశారు. సిబ్బందిలో డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, నరేందర్ పాల్గొన్నారు. ఈ ఘటనతో పట్టణంలో సంచలనం ఏర్పడింది. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## హిందువులకు ఒకే ఆలయం, ఒకే బావి ఉండాలి: మోహన్ భగవత్

**అలీఘడ్ ఏప్రిల్ 20(ప్రజాక్షేత్రం):** దేశంలోని హిందువులకు ఒకే ఆలయం , ఒకే బావి ఉండాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అధినేత మోహన్ భగవత్ పిలుపు నిచ్చారు. హిందువులంతా కలిసికట్టుగా ఉండాలి. మతపరమైన సామరస్యాన్ని పెంపొందింపచేయాలని ఆయన కోరారు. అంతా కలిసి ఒకే గుడికి వెళ్లాలి. ఒకే జలాశయానికి వెళ్లి మంచినీరు తీసుకోవాలని, అప్పుడే వారి మధ్య ఉండాల్సిన సోదర బంధం ఇనుమడిస్తుందని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని అలీఘఢ్‌లో ఆయన ఐదు రోజుల పర్యటనకు ఆదివారం వచ్చారు. ఐక్యతకు ప్రతీక దేవుడు, జలం, మరణానంతర అంత్యక్రియలు ఇవన్నీ కూడా సామూహికంగా జరగాల్సి ఉంది. హిందూ సమాజానికి విలువలు, సంస్కారం కీలకం, సాంప్రదాయం, సాంస్కృతిక విలువుల , నైతిక సూత్రాల మూలాలు ఉన్న సామాజిక వ్యవస్థ నిర్మాణంలో అంతా పాలుపంచుకోవల్సి ఉంటుందని స్పష్టం చేశారు. స్వయం సేవకులను ఉద్ధేశించి ఆయన భావోద్వేగంతో మాట్లాడారు. సమైక్యత , సామరస్య మూల సిద్ధాంతాలను ఇంటిలోనూ బయట ఎప్పటికప్పుడు తమ సందేశం వెలువరిస్తూ ఉండాలి, ఆచరిస్తూ ఉండాలని కోరారు. సమాజానికి నిర్మాణాత్మక శక్తిగా స్వయం సేవక్‌ల బృందం ఉంటుందని తెలిపారు. పండుగలు వస్తే సామూహికత ఉట్టిపడాల్సి ఉంటుంది. జాతీయవాదం, సామాజిక సహజీవన లక్షణాలు అణువణువునా ద్యోతకం కావల్సి ఉందని చెప్పారు.





## కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే

# ఊరుకునేది లేదు....

- ఏదైనా ఉంటే సిద్ధాంత పరంగా విమర్శలు....
- మొదట ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టండి....
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి...




**మెదక్ ఏప్రిల్ 20 (ప్రజా క్షేత్రం)** బీ అర్ ఎస్ కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెట్టి కొట్టడాన్ని బీ అర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఖండించారు. ఆదివారం మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే పైన కేసు నమోదు చేయాలని బీ అర్ ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం బీ అర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బీఅర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మీడియా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార పార్టీ స్థానిక ఎమ్మెల్యే మాజీ సీఎం కేసీఆర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. అధికారం ఉందని పోలీసులను అడ్డుపెట్టుకుని ఇష్టం వచ్చినట్లు బీ అర్ ఎస్ కార్యకర్తలపై కేసులు పెట్టడం మీ మూర్ఖత్వానికి నిదర్శనమని అన్నారు. రామాయంపేట లో చేసిన వ్యాఖ్యలకు బీ అర్ ఎస్ నాయకులు పోలీస్ కంప్లైంట్ ఇవ్వడానికి వెళితే అది మా పరిధి కాదని సీఐ తీసుకోలేదు, కానీ అదే వ్యాఖ్యలపై బీ అర్ ఎస్ నాయకులు కౌంటర్ ఇస్తే వారిపై కేసులు నమోదు చేసి కొట్టడం ఎంత వరకు సమంజసం అన్నారు. ప్రజా స్వామిక వ్యవస్థలో అందరికీ మాట్లాడే హక్కు ఉందని, ఇలా అడిగిన వారిపై కేసులు పెట్టి కొట్టించడం ఏంటని ప్రశ్నించారు. ఏదైనా ఉంటే సిద్ధాంత పరంగా విమర్శలు చేసుకోవాలి కానీ ఇలా చేసి ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారని అన్నారు. బీ అర్ ఎస్ పార్టీ నాయకులను అణచివేయాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు ట్రోల్ చేసిన వారిపై చర్యలు ఎక్కడ తీసుకోలేదన్నారు. ఎమ్మెల్యే రోహిత్ రావు కేసీఆర్ పైన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ వినతిపత్రం రామాయంపేట లో సీఐ తీసుకోలేదని, ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియా లో ట్రోల్ చేసిన వారిపై చర్యలు ఎక్కడ తీసుకోలేదు, కానీ బీ అర్ ఎస్ కార్యకర్తలు కౌంటర్ ఇస్తే వారిని ఎందుకు కేసు నమోదు చేశారు, ఒక వేళ అలా కేసు పెడితే ఎమ్మెల్యే పైన ముందుగా కేసు పెట్టిన తర్వాత బీ అర్ ఎస్ కార్యకర్తలపై పెట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడం పై దృష్టి పెట్టండి, కానీ విమర్శలు కాదన్నారు. మిమల్ని గెలిపించిన నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కారం చేసే విధంగా పని చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ కంఠరెడ్డి తిరుపతి రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ జెడ్పీ వైస్ చైర్పర్సన్ లావణ్య రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, బీ అర్ ఎస్ నాయకులు మామిళ్ళ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏకం కానున్న 'మహా' నేతలు.. స్పందించిన సీఎం

**మహారాష్ట్ర ప్రభుత్వ హిందీ నిర్ణయాన్ని విభేదిస్తున్న ఠాక్రే సోదరులు**

**ప్రజా క్షేత్రం, నేషనల్ బ్యూరో:**

మహారాష్ట్ర విద్యావిధానంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఉద్ధవ్ థాకరే, రాజ్ థాకరే సోదరులు విభేదిస్తున్నారు. దీనిపై సమైక్యంగా పోరాడేందుకు ఉభయులూ ఏకం కానున్నరంటూ చర్చ కూడా మొదలైంది. దీనిపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తొలిసారి స్పందించారు. "తిరిగి వారిద్దరూ ఏకం కావాలని అనుకుంటే తమకు సంతోషమేనని అన్నారు. ఎవరైనా సరే విభేదాలు పరిష్కరించుకుంటే మంచి విషయమే. అంతకంటే నేను చెప్పేదేముంది?'' అని దేవేంద్ర ఫడ్నవిస్ అన్నారు. మహారాష్ట్ర సంస్కృతి, భాషాపరమైన గుర్తింపు విషయంలో వెనక్కి తగ్గేది లేదని, దీనిపై విభేదాలు మరచి ఉద్ధవ్ థాకరేతో పనిచేసేందుకు సిద్ధమేనని రాజ్‌థాకరే ఇటీవల ఒక పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో తెలిపారు. కీలకమైన అంశాలు తెరపైకి వచ్చినప్పుడు తమ మధ్య ఉన్న విభేదాలు చాలా స్వల్పమవుతాయని, మహారాష్ట్ర, మహారాష్ట్ర ప్రజల విషయానికి వచ్చే సరిగి విభేదాలు లెక్కలోకి రావని చెప్పారు. ఇరుపక్షాలు ఆసక్తిగా ఉంటే కలిసి పనిచేందుకు సిద్ధమేనని చెప్పారు. ఉద్ధవ్ థాకరే సైతం మరో కార్యక్రమంలో తమ మధ్య ఉన్న చిన్నచిన్న విభేదాలను మరాఠా ప్రజల ప్రయోజనాల కోసం పక్కన పెట్టేసేందుకు సిద్ధమేనని అన్నారు. అయితే మహారాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉండే వాళ్లను దగ్గరకు రానీయకూడదని చెప్పారు. ఒకే మాట మీద ఉండాలన్నారు.





# రెండు రోజులుగా కుండపోత వర్షం



- జమ్మూకశ్మీర్ లో భయానక పరిస్థితులు
- విరిగిపడుతున్న కొండచరియలు
- ముగ్గురు మృతి
- అప్రమత్తంగా ఉండాలని సీఎం ఒమర్ అబ్దుల్లా సూచన

**ప్రజా క్షేత్రం, నేషనల్ బ్యూరో:** గత రెండు రోజులుగా జమ్ముకశ్మీర్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. క్లౌడ్ బరస్ట్ కారణంగా ఏకధాటిగా వర్షం కురిసింది. ఆగకుండా కురుస్తున్న కుండపోత వానల కారణంగా భారీగా కొండచరియలు విరిగిపడుతున్నాయి. అయితే ఈ భారీ వర్షాల కారణంగా ఇప్పటి వరకు ముగ్గురు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. సుమారు 100 మందిని సహాయక బృందాలు కాపాడాయి. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. జమ్ముకశ్మీర్‌లో భారీ వర్షాలు భీభత్సం సృష్టిస్తున్నాయి. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా రాంబన్ జిల్లాలో దాదాపు 40 ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. కొండ చరియలు విరిగి పడడంతో ప్రధాన మార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. బాగ్నా గ్రామంలో ఇల్లు కూలి పోవడంతో ముగ్గురు మరణించారని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాంబన్ కుల్బీర్ సింగ్ ధృవీకరించారు. మృతులను మొహమ్మద్ అకిబ్ (14), మొహమ్మద్ సాకిబ్ (9), మోహన్ సింగ్ (75) గా గుర్తించారు. వీరందరూ బాగ్నా పంచాయతీ నివాసితులు. మరోవైపు.. చాలా చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు పేర్కొన్నారు. సుమారు 100మందిని సహాయక బృందాలు రక్షించినట్లు అధికారులు తెలిపారు. శిథిలాల కింద వాహనాలు చిక్కుకుపోయినట్లు చెబుతున్నారు. పశ్చిమాసియాలోని ప్రత్యేకమైన వాతవరణ పరిస్థితుల వల్లే జమ్మూలో భారీ వర్షాలు, తుఫాను సంభవించిందని వాతావరణ శాఖ తెలిపింది. ఐదేళ్లలో ఇంత భారీ స్థాయిలో వర్షాలు, బలమై గాలులు వీయడం ఇదే మొదటిసారని పేర్కొంది. ఇదిలా ఉండగా.. భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు.



## కాటేజీల నిర్మాణానికి వినోద్,స్వాతి దంపతులు 15 లక్షల ఆర్థిక సహాయం

**ప్రజా క్షేత్రం కొమురవెల్లి20 ఏప్రిల్**

సిద్దిపేట జిల్లా శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం కొమురవెల్లి నందు దేవాదాయశాఖ కమిషనర్ గారి ఆదేశాల మేరకు సుమారు 17 కోట్ల వ్యయంతో చే పట్టుచున్న 100 కాటేజీల నిర్మాణంలో భాగంగా హైదరాబాద్ లోని రాజేందర్ నగర్ వాస్తవ్యులు శ్రీమతి శ్రీ వినోద్ కుమార్ స్వాతి దంపతులు క్రీస్తు శేషులు విట్టల్ రావు గారి జ్ఞాపకార్థం వారి తల్లి శారద భాయ్ గారి చేతుల మీదుగా కాటేజీ నిర్మాణానికి అయ్యే పదిహేను లక్షల రూపాయల చెక్కును ఈరోజు కార్యనిర్వాహణాధికారి శ్రీమతి అన్నపూర్ణ మేడం గారికి అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇంజనీర్ మహిపాల్ రెడ్డి aeo శ్రీనివాస్ గారు పర్యవేక్షకులు శ్రీరాములు మరియు సురేందర్ రెడ్డి గారు ఆలయ ప్రధాన అర్చకులు మహదేవన్ మల్లికార్జున్ గారు ఏఈ సతీష్ గారు పాల్గొన్నారు



# పన్నీరుపై ఓ నజర్ వేయండి..!

మనం ఏ రెస్టారెంట్ కు వెళ్లిన పన్నీరు చాలా విరివిగా దొరుకుతూ ఉంటుంది. అయితే నార్త్, సౌత్ అనే తేదా లేకుండా దేశంలో చాలా మందే పన్నీరును ఇష్టపడుతారు. పన్నీరుతో చేసిన కర్రీలను ఎగబడి తింటారు. అయితే ఉత్తర భారతదేశంలో ప్రజలు కాస్త ఎక్కువగా తీసుకునే ఆహారాల్లో పన్నీరు టాప్ ప్లేస్ లో ఉంటుంది. పన్నీరు ఆరోగ్యానికి అనేక రకాలుగా మేలు చేస్తుంది. మన శరీరానికి కావాల్సిన ప్రొటీన్, కాల్షియం,విటమిన్లు పన్నీరులో ఉంటాయి. గుండె,ఎముకలు, రోగనిరోధక శక్తి,బరువును నియంత్రించడంలో పన్నీరు చాలా ప్రభావవంతంగా ఉంటుంది. అయితే పన్నీరు తినేవాళ్లు షాక్ కు గురయ్యే ఓ రిపోర్ట్ తాజాగా బయటికొచ్చింది. మనదేశంలో అత్యధికంగా కల్తీ అవుతున్న ఆహారాల్లో పన్నీరు ఒకటని తాజాగా ఓ రిపోర్ట్ లో తేలింది. మార్కెట్లలో, రెస్టారెంట్లలో, ఫుడ్ జాయింట్స్ లో అమ్ముతున్న పన్నీరులో చాలావరకు కల్తీ జరుగుతున్నట్లు ఫుడ్ సేఫ్టీ ఏజెన్సీలు గుర్తించాయి. దీనిపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని, పన్నీరు కల్తీ కారణంగా ప్రజలు ఆరోగ్యపరంగా ప్రభావితం కాకుండా తక్షణమే యాక్షన్ తీసుకోవాలంటూ కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి.. ఇటీవల కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డాని కోరారు. అయితే మీరు మార్కెట్ లో లేదా షాపులో కొన్న పన్నీరు ఒరిజనలా లేదా కల్తీదా అని ఇంట్లో ఎలా గుర్తించాలో ఇప్పుడు చూద్దాం.





**నకిలీ పన్నీరును ఇలా గుర్తించండి**

- పన్నీరుని చేతులతో నలిపితే అది పిండిలాగా అయిపోతే అది కల్తీ పన్నీర్ అని అర్థం చేసుకోవాలి. నకిలీ పన్నీరులో ఉండే స్కిమ్డ్ మిల్క్ పౌడర్ ఎక్కువ ఒత్తిడిని తట్టుకోలేదు.
- పన్నీరును నీళ్లలో వేసి కాసేపు మరిగించి చల్లారాక దానిలో కందిపప్పు పొడి కలిపితే అది ఎరుపు రంగులోకి మారితే అది కల్తీ పన్నీర్ అని అర్థం చేసుకోవాలి.
- నిజమైనపన్నీరుమృదువైనలేదామెత్తగాఉండి పాల వాసన కలిగి ఉంటుంది. అయితే నకిలీ పన్నీరు రసాయనాలు లేదా పుల్లటి వాసన కలిగి గట్టిగా, ప్లాస్టిక్ లా గట్టిగా ఉంటుంది.
- నిజమైన పనీర్ తెల్లగా ఉంటుంది. నకిలీ పనీర్ రంగు మారవచ్చు.
- ఒక కప్పులో కొంచెం పనీర్ వేసి వేడి నీటిలో ఉంచండి. అది నకిలీ పన్నీరు అయితే వేడి నీటిలో వేసిన తర్వాత రబ్బరులా మారిపోయితుంది,ఆయిల్ రిలీజ్ అవుతుంది..దానిపై వింత పొరలా ఏర్పడుతుంది. నిజమైన పనీర్ నీటిలో చిన్న ముక్కలుగా విడిపోతుంది.
- పన్నీరుని తడిపి చల్లారిన తర్వాత అయోడిన్ టింక్చర్ రాయండి. పన్నీర్ నీలం రంగులోకి లేదా నలుపుగా మారితే అది నకిలీ పన్నీర్. నిజమైన పన్నీర్ రంగు మారదు.

# పెళ్లికి ముందు వీటిపై క్లారిటీ అవసరం





**పెళ్లి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత ముఖ్యమైన ఘట్టం. ఇది వ్యక్తిగత జీవితాన్నే కాకుండా మానసిక క్షోభను దూరం చేస్తుంది. వివాహంలో భౌతిక కలయిక ఎంత ముఖ్యమయిందే.. అయితే మానసిక, భావోద్వేగ సంబంధాలు సమానంగా ముఖ్యమైనవి. వివాహానికి ముందు భాగస్వాములు ఇద్దరూ తమ భావాలు, ఆలోచనలు, అంచనాలను ఒకరితో ఒకరు పంచుకోవాలి. ఈ చర్చ సంబంధాన్ని బలోపేతం చేయడమే కాకుండా ఒకరికొకరు ఇష్టాలు, అయిష్టాలు, ప్రాధాన్యతలు, జీవిత దృష్టిని అర్థం చేసుకోవడంలో సహాయపడుతుంది. అందువల్ల ఇద్దరూ ఆలోచనలు, జీవనశైలి గురించి పూర్తిగా తెలుసుకోవాలి తద్వారా వారు బలమైన, సంతోషకరమైన జీవితాన్ని ప్రారంభించగలరు.**

**జీవనశైలి విషయంలో క్లారిటీ**

ఆరోగ్య పరిస్థితి, జీవనశైలి గురించి కూడా చర్చించడం చాలా ముఖ్యం. పెళ్లికి ముందు ఇద్దరికీ ఒకరికొకరు ఎలాంటి అనారోగ్య సమస్యలున్నాయో, ఎలాంటి జీవనశైలిని అలవర్చుకోవాలను కుంటున్నారో తెలుసుకోవాలి. ఈ విషయాలు సంబంధంలో సామరస్యాన్ని కొనసాగించడంలో సహాయపడతాయి.

**ఎకానామికల్ కండీషన్**

పెళ్లి తర్వాత ఆర్థిక పరిస్థితి పెద్ద సమస్యగా మారవచ్చు, కాబట్టి పెళ్లికి ముందు ఈ అంశాన్ని బహిరంగంగా చర్చించడం చాలా ముఖ్యం. అబ్బాయి, అమ్మాయి తమ నెలవారీ ఆదాయం ఎంత, ఎలాంటి ఫైనాన్షియల్ ప్లానింగ్ చేయాలనుకుంటున్నారో తెలుసుకోవాలి. అలాగే ఖర్చులను ఎలా విభజించాలో నిర్ణయించడం ముఖ్యం. ఈ చర్చ భవిష్యత్తులో ఆర్థిక ఒత్తిళ్లను తగ్గించి, సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది.

**పిల్లలు,తల్లిదండ్రుల**

పెళ్లికి ముందు స్పష్టంగా చర్చించాల్సిన ముఖ్యమైన అంశం ఇది. భవిష్యత్తులో పిల్లలను కనాలనుకుంటున్నారా, పిల్లల పెంపకం, విద్య, భవిష్యత్తు ప్రణాళికల గురించి వారి అభిప్రాయాలు ఏమిటో ఇద్దరూ నిర్ణయించుకోవాలి.

**ఉద్యోగం**

ప్రతి వ్యక్తికి తన కెరీర్‌కు సంబంధించి ప్రత్యేక దృక్పథం ఉంటుంది. పెళ్లికి ముందు ఇద్దరూ ఒకరి కెరీర్‌ను మరొకరు అర్థం చేసుకోవాలి, ఒకరికొకరు ఎలా మద్దతు ఇవ్వాలో నిర్ణయించుకోవాలి.



# అటు బిర్యానీ టేస్ట్.. ఇటు చక్కటి ఆరోగ్యం

ప్రతి రోజు ఉదయం దోశ, ఇడ్లీ, బోండాలు తిని తిని చాలామందికే బోర్ కొడుతుంది. వెరైటీగా ఏదైనా చేసుకోవాలని చాలా మంది అనుకుంటారు. అలాంటి వారికి కిచిడి చాలా చక్కటి ఎంపికగా నిలుస్తుంది. పప్పులు, కూరగాయలు మిశ్రమంతో చేసిన ఈ రుచికరమైన వంటకం పిల్లలు, పెద్దలు, బ్యాచిలర్స్ కూడా చాలా ఇష్టంగా తింటారు. అయితే కిచిడి తయారు చేయడం పెద్ద బ్రహ్మవిద్య ఏం కాదు. చాలా సింపుల్ చేసుకోవచ్చు. ఈ సారి కిచిడికి ఒక కొత్త వేరియంట్ ట్రై చేయండి. అదే దమ్ కిచిడీ. ఇది కిచిడిని మరింత రుచికరంగా తయారుచేస్తుంది. అలాగే ఇది చాలా సులభమైన పద్ధతిలో చేసుకోగలుగుతారు. ఇది సేమ్ బిర్యానీ లాగా రుచిగా ఉంటుంది. అయితే ఈ కిచిడి వల్ల చాలా ఆరోగ్యకరమైన లాభాలు ఉన్నాయని వైద్యులు సూచిస్తున్నారు. ఉదయాన్నే కిచిడి తినడం వల్ల పప్పుల్లో ప్రొటీన్ వల్ల బాడీకి ఎంతో ఎనర్జీ అంది రోజంతా ఉత్సాహంగా ఉంటామని ఆరోగ్య నిపుణులు తెలిపారు. మరి అంతటి ఆరోగ్యాన్ని ఇచ్చే దమ్ కిచిడి తయారీని ఇక్కడ తెలుసుకుందాం..

తయారీ విధానం: ముందుగా బియ్యం మరియు కందిపప్పును కడిగి, 30 నిమిషాలు నీటిలో నానబెట్టండి. ఈలోపు ఉల్లిపాయలు, టమాటాలు, పచ్చిమిర్చి, కొత్తిమీర, పుదీనా అన్నీ చిన్నగా కట్ చేసి వుంచండి.
స్టవ్ మీద గిన్నె పెట్టి నెయ్యి, నూనె వేడి చేసి దానిలో దాల్చిన చెక్క, లవంగాలు, యాలకులు, బిర్యానీ ఆకు వేసి వేయించండి.
బిర్యానీ దినుసులు వేయించిన తర్వాత ఉల్లిపాయలు వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించండి.
అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి, పచ్చి వాసన పోయేంత వరకు మగ్గించండి.
ఇప్పుడు టమాటాలు, పచ్చిమిర్చి వేసి, మెత్తబడే వరకు ఉడికించండి.

| కావల్సినవి |
|---|
| బాస్మతి బియ్యం - 2 కప్పులు |
| కందిపప్పు - 1/2 కప్పు |
| ఉల్లిపాయలు - 2 |
| టమాటాలు - 2 |
| పచ్చిమిర్చి - 4 |
| అల్లం వెల్లుల్లి పేస్ట్ - 2 టేబుల్ స్పూన్లు |
| కొత్తిమీర - కొద్దిగా |
| పుదీనా - కొద్దిగా |
| గరం మసాలా - 1 టీస్పూన్ |
| పసుపు - 1/2 టీస్పూన్ |
| కారం - 1 టీస్పూన్ |
| ఉప్పు - రుచికి తగినంత |
| నెయ్యి - 2 టేబుల్ స్పూన్లు |
| నూనె - 2 టేబుల్ స్పూన్లు |
| నీరు - 4 కప్పులు |
| దాల్చిన చెక్క - 2 చిన్న ముక్కలు |
| లవంగాలు - 4 |
| యాలకులు - 2 |
| బిర్యానీ ఆకు - 1 |





# జింఖానా సందడి మామూలుగా లేదుగా..!

తెలుగువారి ముందుకు 'ప్రేమలు' చిత్రంతో నస్లెన్ చేసిన సందడి తెలుగు ప్రేక్షకులు మరిచిపోరు. అతని తాజా చిత్రం 'అలప్పుళ జింఖానా' మలయాళంలో చక్కని విజయాన్ని అందుకుంది. 'ప్రేమలు'కు తెలుగు లో లభించిన ఆదరణను దృష్టి పెట్టుకుని నస్లెన్ లేటెస్ట్ మూవీని 'జింఖానా' పేరుతో విడుదల చేయబోతున్నారు. ఈ స్పోర్ట్స్ యాక్షన్ ఎంటర్ టైనర్ లో లుక్మాన్ అవరన్, గణపతి, బేబీ జీన్, సందీప్ ప్రదీప్, ఫ్రాంకో ఫ్రాన్సిస్, శివ హరిహరన్ ఇతర కీలక పాత్రలను పోషించారు. ఖలీద్ రహ్మాన్ దర్శకత్వంలో దీనిని ప్లాన్ బి మోషన్ పిక్చర్స్, రీలిస్టిక్ స్టూడియోస్ బ్యానర్స్ నిర్మించారు. ఏప్రిల్ 25న తెలుగులో విడుదల కాబోతున్న 'జింఖానా' మూవీ ట్రైలర్ ను ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి శనివారం విడుదల చేశారు. బాక్సింగ్ నేర్చుకునేందుక సిద్ధపడ్డ కొద్ది మంది కుర్రాళ్ళ కథ ఇది. బాక్సింగ్ ను సరదాగా నేర్చుకోవాలనుకున్న వీరి జీవితాలను ఆ క్రీడ ఎలా మార్చేసిందన్నదే కథ. బాక్సింగ్ అంటే కేవలం పంచ్ లు ఇవ్వడం కాదు... క్రమశిక్షణ కూడా అనేది వారు తెలుసుకుంటారు. సరదాగా మొదలెట్టిన బాక్సింగ్ క్లాసెస్ వారి జీవితాలను ఊహించని మలుపులు తిరుగుతుంది. అవేమిటనేది తెర మీద చూడాల్సిందే అంటున్నారు ధృకుడు ఖలీద్ రహ్మాన్. విష్ణు విజయ్ సంగీతాన్ని అందించగా, జిమ్షి ఖలీద్ సినిమాటోగ్రఫీ విజువల్ ట్రీట్ గా ఉండబోతోందని ఖలీద్ తెలిపారు.



# చీర కట్టుతో ఆకట్టుకున్న అనుపమ

తెలుగు ప్రేక్షకులకు పరిచయం అక్కరకు లేని పేరు అనుపమ పరమేశ్వరన్.. తమిళ చిత్రమైన కోడి సినిమాతో సినీ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు.. తర్వాత ఈ బ్యూటీ 2017 జనవరిలో విడుదలైన శతమానం భవతి సినిమాలో శర్వానంద్ సరసన నటించి.. తెలుగు ప్రేక్షకుల మనసు దోచేసింది. ఇక ప్రేమమ్, అఆ, నటసార్వభౌమ, ఉన్నది ఒక్కటే జిందగీ, కార్తికేయ 2, టిల్లు స్క్వేర్ వంటి సినిమాల్లో అవకాశం కొట్టేసి మంచి గుర్తింపు సొంతం చేసుకుంది.తన టాలెంట్‌తో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఉత్తమ నటిగా పేరు తెచ్చుకుంది. అనుపమ పరమేశ్వరన్ కేవలం తెలుగులోనే కాకుండా.. మలయాళ, తమిళ చిత్రాల్లో కూడా నటించి జనాల మెప్పు పొందింది. ఇకపోతే అనుపమ అటు సినిమాల్లో బిజీగా ఉన్నప్పటికీ.. ఇటు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ప్రేక్షకుల్ని అలరిస్తుంటుంది. తరచూ ఏదో ఒక పోస్ట్‌తో టచ్‌లో ఉంటుంది. తాజాగా అనుపమ పరమేశ్వరన్ సోషల్ మీడియా వేదిక అయిన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టింది. చీరకట్టులో సంప్రదాయ లుక్‌లో అనుపమ స్టన్నింగ్ ఫొటో షూట్ చేసింది. ఆకట్టుకునే జ్యువెలరీ ధరించి, నుదుటన బొట్టు, జడలో చామంతి పూలతో అనుపమ ఫొటో షూట్ ప్రేక్షకుల్ని విపరీతంగా ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ హీరోయిన్ లేటెస్ట్ ఫొటో షూట్ నెట్టింట వైరల్ అవుతోంది.

# 'పెళ్లి అయినా.. కాకపోయినా ఫర్వాలేదు'

తెలుగు ప్రేక్షకుల మనసులో నటి త్రిషకు ప్రత్యేక స్థానం ఉంటుంది. అద్భుతమైన తెలుగు చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. నాలుగు పదిల వయస్సులోనూ వరుస పెట్టి సినిమాలు చేస్తూ.. ఆమె ప్రేక్షకులను అలరిస్తున్నారు. అయితే, ఆమె వైవాహిక బంధంలోకి ఎప్పుడు అడుగు పెడుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆమె పెళ్లి గురించి ఇప్పటికే ఎన్నో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆమె వివాహంపై తన అభిప్రాయాన్ని బయటపెట్టారు. తనకు పెళ్లిపై సదుద్దేశం లేదని వ్యాఖ్యలు చేశారు. 'థగ్ లైఫ్' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమెను.. 'మూడుముళ్ల బంధంపై మీ అభిప్రాయం ఏమిటి?' అని ప్రశ్నించగా.. "నిజం చెప్పాలంటే నాకు వివాహంపై నమ్మకం లేదు. నాకు పెళ్లి అయినా ఓకే, కాకపోయినా ఫర్వాలేదు" అని ఆమె బదులిచ్చారు. ఆమె ఇచ్చిన సమాధానంతో పక్కనే ఉన్న కమల్‌హాసన్ షాకయ్యారు. త్రిష పెళ్లి గురించి కొంతకాలంగా వదంతులు వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. ఆమె ప్రేమలో ఉన్నారని త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్నారని ఇటీవల ప్రచారం జరిగింది. ఆ వదంతులను ఆమె ఖండించారు. "పెళ్లి ఎందుకు చేసుకోలేదు అంటే నా వద్ద సమాధానం లేదు. పెళ్లి ఎప్పుడు చేసుకుంటానో మాత్రం నాకే తెలియదు. నా మనసుకు నచ్చిన వ్యక్తి దొరికితే కచ్చితంగా చేసుకుంటాను. నన్ను పెళ్లి చేసుకోబోయేవాడు జీవితాంతం నాకు తోడు ఉంటాడనే నమ్మకం కలగాలి. అప్పుడే చేసుకుంటాను. పెళ్లి చేసుకొని విడాకులు తీసుకోవడం నాకు ఇష్టం లేదు. పెళ్లి చేసుకొని చాలామంది అసంతృప్తితో జీవిస్తున్నారు. అలాంటి పరిస్థితి నాకు ఎదురుకాకూడదు" అని ఓ సందర్భంలో చెప్పారు.



# రామాయణం 2 కోసం

కథానాయకుడు యశ్ నిర్మిస్తున్న బహుభాషా చిత్రాల్లో 'టాక్సిక్'తో పాటు 'రామాయణ' ఉన్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ రూపొందిస్తున్న ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి నటిస్తుండగా.. రావణుడి పాత్రను యశ్ పోషిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా తొలి భాగం చిత్రీకరణ ముగింపు దశకు చేరుకోగా.. ఇప్పుడు రెండో భాగానికి సంబంధించి ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. మే నెలాఖరు నుంచి 'రామాయణ: పార్ట్ 2' చిత్రీకరణ మొదలు కానుందని సమాచారం. ఈ షెడ్యూల్‌లో తొలుత సీత పాత్రకు సంబంధించి అశోక వనం ఎపిసోడ్స్ చిత్రీకరించనున్నారని.. జూన్ నుంచి రణ్‌బీర్‌పై రాముడి పాత్రకు సంబంధించిన సన్నివేశాలు తెరకెక్కిస్తారని తెలిసింది. అలాగే వీళ్లిద్దరిపై రెండు పాటల్ని కూడా చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ చిత్ర తొలి భాగం వచ్చే ఏడాది దీపావళికి రానుండగా.. రెండో భాగం 2027 దీపావళికి విడుదల కానుంది.





# రాబిన్ హుడ్ ఓటీటీ డేట్ ఫిక్స్..?

ఇటీవల కాలంలో సినిమాల ట్రెండ్ చాలా మారిపోయింది. రీసెంట్ టైంలో చాలా సినిమాలు ఒకేసారి ఓటీటీ వేదికగా, సినిమా థియేటర్లలోనూ విడుదల అవుతున్నాయి. చాలా వరకు సినిమాలు నెలలోపే ఓటీటీ వేదికల్లో రిలీజ్ అవుతున్నాయి. ఈ విషయంలో చిన్నా పెద్దా అనే తేడాలు ఉండట్లేదు. మరీ బ్లాక్ బస్టర్ అనుకుంటే నెలన్నర నుంచి రెండు నెలలకు స్ట్రీమింగ్ చేస్తున్నారు. మరోవైపు 'సంక్రాంతికి వస్తున్నాం'తో జీ5 ఓటీటీ సంస్థ.. సరికొత్త పంథాలో వెళ్తోందని చెప్పాలి. ఒకేసారి అటు టీవీ, ఇటు ఓటీటీల్లో సినిమాని స్ట్రీమింగ్ చేస్తున్నారు. వెంకీ మూవీతో పాటు రీసెంట్ గా 'కింగ్ స్టన్' చిత్రాన్ని ఇలానే రిలీజ్ చేశారు. ఇప్పుడీ లిస్టులోకి 'రాబిన్ హుడ్'కూడా చేరబోతున్నట్లు తెలుస్తోంది. నితిన్, శ్రీలీల జంటగా నటించిన ఈ సినిమా.. ఉగాది కానుకగా మార్చి 28న థియేటర్లలోకి వచ్చింది. కాకపోతే ఘోరంగా ఫ్లాప్ అయింది. కనీస వసూళ్లు రాక చతికిలపడిందని టాక్ వినిపిస్తుంది. ఇప్పుడీ మూవీని మే 4న టీవీ, ఓటీటీల్లో స్ట్రీమింగ్ చేయనున్నారని టాక్ వినిపిస్తుంది. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.


Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330